www.trinetnews.com

ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 61 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం అక్టోబర్ 05, 2026 పేజీలు:12 వెల.10/-

## శంషాబాద్‌లో ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం




హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి ప్రమాదం తప్పింది. పుణె నుంచి వస్తోన్న ఇండిగో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీంతో ఇండిగో 6ఇ352 విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. పైలట్ సూచనతో విమానాన్ని నిపుణుల బృందం తనిఖీ చేసింది. విమానం చండీగఢ్ వెళ్లాల్సి ఉండగా అధికారులు.. ఆ సర్వీసును రద్దు చేశారు.

# హైదరాబాదీలకు బిగ్ అలర్ట్..

## అమల్లోకి కొత్త మున్సిపల్ చట్టం..




- కొత్త మున్సిపల్ చట్టం అమల్లోకి
- అక్టోబర్ 2 నుంచి కొత్త విధానం
- ఇంటి రిజిస్ట్రేషన్‌తోనే మ్యుటేషన్
- ఆస్తులకు ప్రత్యేక ఐడీ కోడ్
- 'క్యూర్--1'తో ఒకే బిల్లు
- ఆస్తిపన్ను పెంపుపై 10% పరిమితి
- భవన అనుమతులు ఆన్‌లైన్‌లోనే
- ఆలస్యమైతే డీమ్డ్ అప్రూవల్
- చెరువులు, నాలాలకు రక్షణ
- రోడ్డు తవ్వకాలపై కొత్త నియంత్రణ

హైదరాబాద్ నగర ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత సులభతరం చేసే కొత్త చట్టం అమల్లోకి వచ్చింది. మున్సిపల్ శాఖను స్వయంగా చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నగర పాలనపై నేరుగా పర్యవేక్షణ సాగించేలా కొత్త వ్యవస్థలో కీలక మార్పులు చేశారు. సీఎం అధ్యక్షతన క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ పనిచేస్తుంది. నగరాభివృద్ధి ప్రాధాన్యాలను ఈ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. కార్పొరేషన్లు, పోలీస్, రెవెన్యూ, హెచ్ఎండీఏ, జలమండలి, విద్యుత్, మెట్రో, ఆర్టీసీ, హైడ్రా అధికారులు ఒకే వేదికపై చర్చించి నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కొత్త చట్టంలోకి వచ్చింది.

**◆ 15 లక్షల నుంచి 1.3 కోట్లకు..**

1955లో పాత మున్సిపల్ చట్టం వచ్చినప్పుడు హైదరాబాద్ జనాభా సుమారు 15 లక్షలు. ఇప్పుడు కోర్ అర్బన్ రీజియన్‌లో దాదాపు 1.3 కోట్ల మంది నివసిస్తున్నారు.

మిగతాద్ది 2 లో

## వాటా తీసుకుంటాం..

# అవసరమైతే లాక్కుంటాం

- బీసీల హక్కుల కోసం పోరాటం
- బీసీ సీఎం అంశంపై మహేష్ గౌడ్ వ్యాఖ్యలు
- బీసీల ప్రాతినిధ్యం పెంచుతాం
- 55%కుపైగా బీసీ సర్పంచ్‌లు
- బీసీలంతా ఏకం కావాలి
- బీసీల వాటా వారికి దక్కాలి




షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య ఆధ్వర్యంలో ఓబీసీ కులగణనపై భారీ బహిరంగ సభ జరిగింది. ఆదివారం ( అక్టోబర్ 4 ) జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. రాహుల్ గాంధీ నాయకత్వంలో గట్టిగా మాట్లాడుతున్నామని.. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం వల్ల తెలంగాణకు కాబోయేది బీసీ సీఎం అని అన్నారు. మాకు రావాల్సిన వాటా తీసుకుంటాం, అవసరమైతే లాక్కుంటామని అన్నారు.

మిగతాద్ది 2 లో




2 లో

## CECని తొలగించాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలు

హైదరాబాద్:
సీపీఎం ఆఫీసులో ఇండి కూటమి నేతలు కీలక భేటీ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై వివాదాల నేపథ్యంలో జజుజ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.



## SIR పై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్:
ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాం-7ను అడ్డుపెట్టుకొని ముస్లిం ఓట్లను తొలగించే యత్నం చేస్తున్నారన్నారు. ముషీరాబాద్, గోషామహల్ ప్రాంతాలలో పెద్దఎత్తున ముస్లిం ఓట్లను తొలిగించే ప్రయత్నం జరుగుతుందని ఓట్లు తొలగిస్తే ఎట్టిపరిస్థితుల్లో చూస్తూ ఊరుకోం అని హైదరాబాద్ ఎంపీ హెచ్చరించారు.

## ఎస్ఎల్‌బీసీ పనుల్లో కీలక ముందడుగు




- షియర్‌జోన్ దాటి తవ్వకాలు
- 6 నెలల్లో 700 మీటర్ల పనులు
- టన్నెల్‌లో 79% పనులు పూర్తి
- మిగిలింది 9.1 కి.మీ.
- రోజుకు 7--7.5 మీటర్ల తవ్వకాలు
- అక్టోబర్ చివరికి జర్మనీ లోకోమోటివ్
- పనుల వేగం పెంచడమే లక్ష్యం

హైదరాబాద్:
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు పడిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రమాదకరమైన షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఆరు నెలల్లో సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. టన్నెల్ పనులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తికాగా.. మరో 9.1 కిలోమీటర్ల తవ్వకాలు మిగిలి ఉన్నాయని తెలిపారు.



2 లో



2లో..

## రష్యా భారత్ వెన్నంటే ఉంది

- పాక్‌కు మద్దతిచ్చినా.. భారత్‌కు రష్యా అండ
- 1971 యుద్ధంలోనూ మాస్కో సాయం
- భారత్--రష్యా బంధం చిరకాలం
- సొంత ప్రయోజనాలే దేశాల విధానం
- అమెరికా--చైనా పోటీ పెరుగుతోంది

భారత్‌కు రష్యా పలు సందర్భాల్లో అండగా నిలిచిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ గుర్తుచేశారు. చరిత్ర మంచిదైనా.. చెడుదైనా.. ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు.

# కరవు మండలాలు ప్రకటించాలి

- రైతులకు కేంద్ర సాయం అందాలి
- రేవంత్‌పై కవిత విమర్శలు
- నీటి కొరత తీవ్రం
- రైతులకు కరెంటు కోతలు
- కృష్ణా జలాలపై ఆరోపణలు



2లో..

హైదరాబాద్:
రాష్ట్రంలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరుణయాగం చేసి.. చేతులెత్తేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ కరవు మండలాలను ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటిస్తే.. రైతులకు కేంద్రం సాయం చేస్తుందని చెప్పారు. మీడియా సమావేశంలో కవిత ఈమేరకు మాట్లాడారు.




2లో..

## 1,200కుపైగా బార్లు మూత

- ఫీజు పెంపుపై యజమానుల ఫైర్
- 8% నుంచి 20%కి పెంపు
- బార్‌పై రూ.30 లక్షల భారం
- ఫీజు తగ్గించాలని డిమాండ్
- డిమాండ్లు నెరవేరే వరకు బంద్

హైదరాబాద్:
ప్రివిలేజ్ ఫీజు పేరుతో ప్రభుత్వం తమపై విపరీతమైన ఆర్థిక భారం మోపుతోందని మండిపడుతూ తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్, బార్ ఓనర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి తెలంగాణలో బార్లు బంద్ పాటించేందుకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఆందోళనలు ఉధృతం చేయాలని నిశ్చయించుకున్న బార్ల యజమానులు,

## బీసీల హక్కుల కోసం పోరాడాలి

- కులగణనలో బీసీలకు న్యాయం
- అందరికీ సమాన అవకాశాలు కావాలి
- గ్రామస్థాయిలో ఓబీసీ సమావేశాలు
- బీసీ హక్కుల సాధనకు ఉద్యమం
- కేంద్రం న్యాయం చేయాలి
- రాహుల్ నాయకత్వంలో ముందుకెళ్తాం



షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య ఆధ్వర్యంలో ఓబీసీ కులగణనపై భారీ బహిరంగ సభ జరిగింది. ఆదివారం ( అక్టోబర్ 4 ) జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. నిజాం రజాకార్లను తరిమి కొట్టిన మనం బీసీల హక్కుల కోసం పోరాడాలని అన్నారు.

2లో..

## 'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై కేసు

- ఏఐ దుర్వినియోగంపై పోలీసుల సీరియస్
- జాన్వీ కపూర్ తీవ్ర ఆగ్రహం
- ఎన్టీఆర్ కూడా స్పందన
- నిందితులపై కఠిన చర్యలకు హెచ్చరిక
- మార్ఫింగ్ వీడియోలపై నెటిజన్ల ఫైర్




2లో..

హైదరాబాద్:
బాలీవుడ్ నటీ జాన్వీకపూర్ మార్ఫింగ్ వీడియోపై హైదరాబాద్ పోలీసులు సీరియసయ్యారు. ఈ నేపథ్యంలో ఈ వీడియో వ్యవహారంపై కేసు నమోదు చేశారు. ఇటువంటి పనులు చేస్తే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించారు. కాగా ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా 'చుట్టమల్లే'(దేవర సినిమా) పాట సెగ కనిపిస్తోంది.



## అమెరికా రోడ్డు ప్రమాదం.. తెలుగు యువతి మృతి

మహబూబాబాద్:
అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన దారం సుప్రజ మృతి చెందారు. సెయింట్ లూయిస్‌లో రెస్టారెంట్ నిర్వహిస్తున్న ఆమె.. రాత్రి రెస్టారెంట్ మూసివేసి స్నేహితురాలితో కారులో ఇంటికి బయలుదేరారు. కొద్దిసేపటికే కారును ట్రక్‌ను ఢీకొనడంతో సుప్రజ అక్కడికక్కడే మృతి చెందగా.. స్నేహితురాలికి తీవ్ర గాయాలయ్యాయి. సుప్రజకు భర్త, కుమారుడు ఉన్నారు.




2 లో

## భైంసాలో రోడ్డు ప్రమాదం.. బస్సు, ఆటో ఢీ.. నుజ్జునుజ్జు అయిన ఆటో

భైంసా:
నిర్మల్ జిల్లా భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ఆటో ఢీ కొన్న ఘటనలో ఆటో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర ఆటో.. ఎదురుగా వస్తున్న బస్సును ఢీ కొట్టింది.

# SIR పై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**
కాగా రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అభ్యంతరాలను స్వీకరించే గడువు గత షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 16నే ముగియాల్సి ఉండగా దానిని ఈ నెల (అక్టోబరు 7) వరకు పొడిగించారు. తుది జాబితాను గత షెడ్యూల్ ప్రకారం.. అక్టోబరు 19న ప్రకటించాల్సి ఉండగా, రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు నవంబరు 9న ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# 1,200కుపైగా బార్లు మూత

**మొదటి పేజీ తరువాయి**
సోమవారం (అక్టోబర్ 5) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్లను పూర్తిగా మూసి వేయనున్నట్లు ప్రకటించారు. ఈ బంద్ పిలుపుతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాదాపు 1,200లకు పైగా బార్ అండ్ రెస్టారెంట్లు మూతపడనున్నాయి.

ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో బార్ స్లాబ్స్ ప్రకారం ప్రివిలేజ్ ఫీజును 8 శాతం నుంచి ఏకంగా 20 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బార్ యజమానుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఇప్పటికే లైసెన్సు ఫీజుల రూపేణా ఏటా రూ.33 లక్షల నుంచి రూ.56 లక్షల వరకు చెల్లిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా తెచ్చిన ప్రివిలేజ్ ఫీజు వల్ల ఒక్కో బార్‌పై అదనంగా మరో రూ.30 లక్షల వరకు భారం పడుతుందని యజమనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్, బార్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి తమ గోడును వెళ్లగక్కారు. బార్ల నిర్వహణ నిబంధనలు, లైసెన్స్ ఫీజులు మరియు అడ్డగోలుగా పెంచిన ప్రివిలేజ్ ఫీజు జీవోను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వం నుంచి స్పందన వచ్చే వరకు బంద్ కొనసాగుతుందని, డిమాండ్లు నెరవేరకపోతే నిరాహార దీక్షలతో పాటు భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని అసోసియేషన్ స్పష్టం చేసింది.

# కరవు మండలాలు ప్రకటించాలి

**మొదటి పేజీ తరువాయి**
"కృష్ణ జలాలు కుప్పం వరకు తరలిపోయాయి. మన పాలమూరుకు రాని పరిస్థితి. సీఎం రేవంత్‌రెడ్డి.. చంద్రబాబుకు నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. హైదరాబాద్ సహా చాలా పట్టణాల్లో నీటి కొరత ఉంది. సాగుకు ఆరేడు గంటలకు మించి విద్యుత్ ఎక్కడా రావడం లేదు. కరెంటు కోతలు నిరూపించేందుకు కొండారెడ్డిపల్లికీ వస్తాను. ప్రభుత్వం రైతులకు కరెంటు ఇచ్చి తీరాల్సిందే" అని కవిత పేర్కొన్నారు.

# వాళ్లంతా పాక్ వైపు ఉంటే.. రష్యా భారత్ వెన్నంటే ఉంది - జైశంకర్

**మొదటి పేజీ తరువాయి**
ఢిల్లీలో జరిగిన 62వ మ్యూనిక్ భద్రతా సదస్సు లో ఆయన మాట్లాడుతూ.. 1950వ దశకంలో ప్రపంచంలోని పలు దేశాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చినప్పుడు సోవియట్ రష్యా మాత్రం భారత్ వెన్నంటే నిలిచిందన్నారు.
1971లో దాయాదితో యుద్ధ సమయంలోనూ భారత్‌కు మాస్కో సాయం చేసిందన్నారు. అప్పట్లో పాక్‌కు మద్దతుగా అమెరికా నిలిచిన విషయాన్ని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా భారత్–రష్యా మధ్య సత్సంబంధాలు కొనసాగుతుండడాన్ని ఆయన ప్రస్తావించారు. మాస్కోతో ఢిల్లీ సంబంధాలపై పాశ్చాత్య దేశాలు ప్రశ్నలు లేవనెత్తుతున్న వేళ విదేశాంగ మంత్రి ఈ విధంగా స్పందించారు.

అమెరికా తన విదేశాంగ విధానాలను క్రమంగా మార్చుకుంటోందని.. తన దేశీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తోందని జైశంకర్ పేర్కొన్నారు. దానికి ప్రతిగా చైనా ఎదుగుతోందన్నారు. అమెరికా–చైనాల మధ్య తీవ్ర పోటీ ఉందన్న విషయం యావత్ ప్రపంచానికి తెలిసిందేనన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వర్ధమాన దేశాలు కూడా సొంత ప్రయోజనాలను గుర్తించి, తమ వ్యూహాత్మక భాగస్వాములను పెంచుకుంటున్నాయన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పనుల్లో కీలక ముందడుగు

**మొదటి పేజీ తరువాయి**
ప్రస్తుతం రోజుకు 7 నుంచి 7.5 మీటర్ల మేర పనులు జరుగుతున్నాయని, అదనపు డ్రిల్లింగ్ బూమర్, ఎలక్ట్రిక్ లోడర్లు, ఆధునిక ఎక్స్‌కవేటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. జర్మనీ నుంచి అక్టోబర్ చివరికి లోకోమోటివ్ రానుందని, దీంతో టన్నెల్‌లో తవ్విన మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో 48 గంటలు పట్టిన నిర్మాణ సైకిల్ ప్రస్తుతం 20--24 గంటలకు తగ్గిందని, దాన్ని సుమారు 10 గంటలకు తగ్గించి పనుల వేగం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులు కొనసాగించాలని సూచించారు.

# 'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై కేసు

**మొదటి పేజీ తరువాయి**
ఏఐ ద్వారా అత్యంత నీచంగా ఎడిట్ చేసిన ఈ వీడియోని కొంతమంది సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. దీనిపై ఎన్టీఆర్‌తో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్ స్పందించారు.




చుట్టమల్లే పాటను ఏఐ టెక్నాలజీతో అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడంపై హీరోయిన్ జాన్వీ కపూర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వీడియోలను క్రియేట్ చేయడం, షేర్ చేయడం ఏఐ దుర్వినియోగమేనని తెలిపారు.ఇలాంటి చేష్టలకు పాల్పడిన వారిపై తప్పకుండా తీవ్రమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె గట్టిగా హెచ్చరించారు. ఈమేరకు ట్విటర్‌లో పోస్ట్ చేశారు.
కాగా ఇప్పటికే ఈ ఏఐ వీడియోపై మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రియాక్ట్ అయ్యారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఇప్పుడు ఈ వివాదం పై హీరోయిన్ జాన్వీ కపూర్ సైతం స్పందించింది. ఏఐ టెక్నాలజీని ఇలా దుర్వినియోగం చేయడం కలవరపాటుకు గురిచేస్తోందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారద్నెపై

**ఫైరవుతున్న నెటిజన్లు**
ఇలాంటి చర్యల వల్ల సెలబ్రిటీల వ్యక్తిగత ప్రతిష్ట, గౌరవానికి తీవ్ర భంగం వాటిల్లుతోందని అభిమానులు మండిపడుతున్నారు. క్రియేటివిటీ పేరుతో నటీనటులు చేయని పనులను చేసినట్లుగా ఏఐ ద్వారా చూపించడం క్షమించరాని నేరమని మండిపడుతున్నారు. టెక్నాలజీని కొత్త ప్రయోగాలకు, విజ్ఞానానికి ఉపయోగించాలని సెలబ్రెటీల వ్యక్తిత్వాన్ని దిగజార్చడానికి కాదని హితవు పలుకుతున్నారు. బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపాలని పెద్ద ఎత్తున డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# భైంసాలో రోడ్డు ప్రమాదం.. బస్సు, ఆటో ఢీ.. నుజ్జునుజ్జు అయిన ఆటో

**మొదటి పేజీ తరువాయి**
ఈ ప్రమాదంలో ఆటో తీవ్రంగా ధ్వంసమవ్వగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




తెలంగాణలో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ వద్ద ఘాట్ రోడ్డులో శనివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడి నలుగురు మహిళలు మృతిచెందారు. 42 మందికి గాయాలయ్యాయి.
వారంతా ఓ వ్యక్తి అంత్యక్రియల కోసం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం కేసారం గ్రామ సర్పంచ్ సమీప బంధువు శుక్రవారం మృతి చెందాడు. అతని అంత్యక్రియలు వికారాబాద్ జిల్లా, ధారూర్ మండలం చింతకుంట గ్రామంలో శనివారం నిర్వహిస్తున్నారు.

ఈ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు కేసారం గ్రామానికి చెందినవారు ఓం నమ:శివాయ ట్రావెల్స్ బస్(ఏపీ03టీసీ 8295)లో చింతకుంట గ్రామానికి బయలుదేరారు. ఉదయం10 గంటల ప్రాంతంలో అనంతగిరి ఘాట్ రోడ్డులో వేగంగా వెళ్తున్న బస్సు మూలమలుపు వద్ద ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా కొట్టింది.

ఈ ప్రమాదంలో బీరగూడం పద్మమ్మ (50), పద్మమ్మ(55), యాదమ్మ(52) అనే ముగ్గురు స్పాట్‌లోనే చనిపోయారు. ప్రమీల(56) అనే మరో మహిళను అస్పత్రికి తరలించగా, ఆమె అప్పటికే చనిపోయినట్టు డాక్టర్లు చెప్పారు. మృతి చెందిన వారిలో ప్రమీల స్వస్థలం రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మున్సిపాలిటీ సింగాపురం కాగా, మిగిలిన ముగ్గురు కేసారం గ్రామానికి చెందినవారు ఉన్నారు.

# హైదరాబాదీలకు బిగ్ అలర్ట్.. అమల్లోకి కొత్త మున్సిపల్ చట్టం..

**మొదటి పేజీ తరువాయి**
నగరం భారీగా విస్తరించింది. వరదలు, ఎండ తీవ్రత, వాయు కాలుష్యం, నీటి కొరత, ట్రాఫిక్, చెరువులు--నాలాల ఆక్రమణలు, ఎత్తైన భవనాల్లో అగ్నిప్రమాదాల ముప్పు వంటి కొత్త సవాళ్లు వచ్చాయి. ఈ మార్పులకు అనుగుణంగా నగర పాలనా వ్యవస్థను మార్చేందుకు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. మూడు కార్పొరేషన్ల ప్రస్తుత సరిహద్దులు మాత్రం మారవు. మేయర్, డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ, కమిషనర్, వార్డు కమిటీ వ్యవస్థ కొనసాగుతుంది. ఐదేళ్ల పదవీకాలం కూడా యథాతథంగా ఉంటుంది.

**◆ ఇంటి రిజిస్ట్రేషన్‌తోనే మ్యుటేషన్?**

ఇంటి కొనుగోలు తర్వాత మ్యుటేషన్‌కు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరాన్ని కొత్త చట్టం తగ్గించనుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యూటేషన్ ఆటోమేటిక్‌గా కొనసాగుతుంది. ప్రతి ఆస్తికి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ఐడెంటిటీ కోడ్ ఇస్తారు. ఆస్తికి సంబంధించిన మున్సిపల్ వివరాలన్నీ ఈ గుర్తింపు సంఖ్యతో అనుసంధానమవుతాయి. ఆస్తిపన్ను, నీటి బిల్లు, మురుగునీటి ఛార్జీలు, పారిశుద్ధ్య బకాయిలను కలిపి 'క్యూర్--1' పేరుతో ఒకే బిల్లు ఇస్తారు. మున్సిపల్ సేవలు, అనుమతులు, లైసెన్సులను ఒకే పోర్టల్ ద్వారా పొందే విధానం వస్తుంది.

**◆ ఆస్తిపన్ను పెంపుపై పరిమితి**

ఈ కొత్త చట్టంలో ఆస్తిపన్ను విధానంలో కీలక మార్పు చేశారు. ఇక వార్షిక అద్దె విలువకు బదులుగా రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించే గైడ్‌లైన్ విలువ ఆధారంగా పన్ను లెక్కిస్తారు. 375 చదరపు అడుగుల వరకు ఉన్న ఆస్తులకు రూ.101 నామమాత్రపు పన్నే కొనసాగుతుంది. మిగతా నివాస ఆస్తులకు గైడ్‌లైన్ విలువపై 0.10 శాతం నుంచి 0.50 శాతం మధ్య రేటును ఆయా కార్పొరేషన్లు నిర్ణయిస్తాయి. నివాసేతర ఆస్తులకు 0.20 శాతం నుంచి 2 శాతం మధ్య రేటు ఉంటుంది.

కొత్త రేట్లు ఖరారయ్యే వరకు నివాస ఆస్తులకు 0.15 శాతం వర్తిస్తుంది. నివాసేతర ఆస్తులకు 0.75 శాతం రేటు ఉంటుంది. కొత్త విధానంతో ఒక్కసారిగా పన్ను భారం పెరకుండా పరిమితులు విధించారు. గత ఏడాది పన్నుతో పోలిస్తే ఏ సంవత్సరంలోనూ పెరుగుదల 10 శాతం దాటదు. ప్రస్తుతం రూ.10 వేల ఆస్తిపన్ను చెల్లిస్తున్న వ్యక్తి మొదటి ఏడాది గరిష్ఠంగా రూ.11 వేలే చెల్లిస్తారు.

**◆ భవన అనుమతుల్లో ఆలస్యానికి చెక్**

భవన అనుమతుల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో సాగుతుంది. నిర్ణీత సమయంలో అధికారులు నిర్ణయం తీసుకోకపోతే దరఖాస్తు పైస్థాయికి వెళు_ుంది. నిర్ణయం రాని సందర్భాల్లో డీమ్డ్ అప్రూవల్‌కు చట్టం అవకాశం ఇస్తోంది. లైసెన్సింగ్ విధానాన్ని కూడా సులభతరం చేశారు. రాత్రివేళల్లో ఎక్కువ సమయం వ్యాపార కార్యకలాపాలు కొనసాగే నైట్ ఎకానమీ జోన్లను ప్రభుత్వం ప్రకటించనుంది. చిన్న ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు పెట్టే పాత విధానంలోనూ మార్పు వస్తుంది. చాలా ఉల్లంఘనలకు సివిల్ జరిమానాలు ఉంటాయి. ముందుగా షోకాజ్ నోటీసు ఇస్తారు. ఆ తర్వాతే జరిమానాపై నిర్ణయం తీసుకుంటారు.

**◆ రోడ్డు తవ్వాలంటే.. కమిటీ ఒకే చెప్పాలి**

నగరంలో ఒక శాఖ వేసిన రోడ్డును మరో శాఖ కొద్ది రోజులకే తవ్వే పరిస్థితులకు చెక్ పెట్టేలా కొత్త వ్యవస్థ వస్తోంది. యుటిలిటీ కోఆర్డినేషన్ కమిటీ రోడ్డు తవ్వకాలపై శాఖల మధ్య సమన్వయం చేస్తుంది. ట్రాఫిక్ నిర్వహణకు క్యూర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ అథారిటీ పనిచేస్తుంది. ఫుట్‌పాత్‌లు, పాదచారుల క్రాసింగ్‌లు, కర్బ్ ర్యాంపులు, వీధి దీపాలు, ట్రాఫిక్ సిగ్నళ్లపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. పాఠశాలల వద్ద సేఫ్ స్కూల్ జోన్లు ఏర్పాటు చేసే అవకాశం కూడా కొత్త చట్టంలో ఉంది.

**◆ చెరువులు.. నాలాలకు మరింత రక్షణ**

చెరువులు, నాలాలు, పార్కులు, బహిరంగ ప్రదేశాల పరిరక్షణకు కొత్త చట్టం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. చెరువు, నాలా, ఇతర జలవనరుల్లో మురుగునీరు లేదా కాలుష్య వ్యర్థాలను వదలరాదు.చెరువులు, నాలాలు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో ఆక్రమణలు, వ్యర్థాలపై చర్యలకు హైడ్రాకు చట్టబద్ధమైన బలం లభిస్తుంది. నిర్మాణ వ్యర్థాలను అనుమతి లేకుండా పారేస్తే కఠిన జరిమానా ఉంటుంది. నాలా, చెరువు, ఫుట్‌పాత్‌పై పారేస్తే జరిమానా రెట్టింపు అవుతుంది. నిర్దేశిత విస్తీర్ణం దాటిన భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. పర్యావరణహిత చర్యలు తీసుకునే ఆస్తులకు అదనపు ఆస్తిపన్ను రాయితీ ఇచ్చే అవకాశం ఉంది.

**◆ విపత్తులకు శాశ్వత ప్రణాళిక**

కోర్ అర్బన్ రీజియన్ మొత్తానికి ఒకే విపత్తు నిర్వహణ ప్రణాళిక ఉంటుంది. క్యూర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ విపత్తుల నివారణ, ముందస్తు సన్నద్ధత, స్పందన, పునరుద్ధరణ చర్యలను సమన్వయం చేస్తుంది. హైడ్రా విపత్తు స్పందన సంస్థగా పనిచేస్తుంది. ఎత్తైన భవనాలు సహా నిర్దేశిత భవనాలకు ఫైర్ ఆడిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసే అవకాశం ఉంటుంది. ప్రమాద స్థాయిని బట్టి తనిఖీలు చేపడతారు. ప్రాణాలకు తక్షణ ముప్పు ఉన్న భవనాన్ని లోపాలు సరిచేసే వరకు సీల్ చేయవచ్చు. వీధులు, పార్కులు, బస్‌స్టాప్‌లు, రవాణా కేంద్రాల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలి. మార్కెట్లు, రవాణా ప్రాంతాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాల నిఘాకు చట్టం ప్రాధాన్యం ఇచ్చింది.

**◆ మహిళలు.. వృద్ధులు.. గిగ్ కార్మికులపై దృష్టి**

మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు, చిన్నారులు, వృద్ధుల అవసరాలను నగర మౌలిక వసతుల్లో పరిగణనలోకి తీసుకోవాలని కొత్త చట్టం చెబుతోంది. జెండర్ ఇన్‌క్లూజన్ సెల్ ఏర్పాటు చేస్తారు. ప్రతి కార్పొరేషన్‌లో ట్రాన్స్‌జెండర్ సమాజం నుంచి ఒకరికి ప్రాతినిధ్యం ఉంటుంది. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు విశ్రాంతి ప్రదేశాలు, పారిశుద్ధ్య సదుపాయాలు, పార్కింగ్, ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్లలో మౌలిక సదుపాయాలు అందించవచ్చు.

**◆ కాలం చెల్లిన నిబంధనలకు తెర**

70 ఏళ్ల నాటి చట్టంలో వందకు పైగా కాలం చెల్లిన నిబంధనలు ఉన్నాయి. టాంగాలు, జట్కాలు, ఎద్దుల బండ్లు, గుర్రాలు, ఒంటెలు, ఏనుగులపై పన్నుల ప్రస్తావన కూడా పాత చట్టంలో ఉంది. నగరంలోకి వచ్చే సరుకుపై ఆక్ట్రాయ్ వసూలు, ఆవిరి విజిల్ వాడకంపై

# CECని తొలగించాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలు

**మొదటి పేజీ తరువాయి**
ఈ నేపథ్యంలో ఇండి కూటమి ఆధ్వర్యంలో ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నామని తదనంతరం 8వ తేదీన ఛలో లోక్‌భవన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించాలని నేతలంతా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.
ఎస్ఐఆర్‌తో పాటు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు కీలక వ్యవహారాల్లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఈసీకీ మరోషాక్ తగిలింది. సుమారు రెండు దశాబ్దాల క్రితం (2006లో) ఆయనపై నమోదైన ఓ ఆత్మహత్య కేసుకు సంబంధించి కేరళ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. నాటి కేసుపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేరళ హోం మంత్రి రమేష్ చెన్నితాలా విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

# బీసీల హక్కుల కోసం పోరాడాలి

**మొదటి పేజీ తరువాయి**
రాష్ట్రంలో కుల గణన చేసిన ప్రభుత్వం మనది అని.. కుల గణన లో OBC లేదని అన్నారు. మేం ఎవరికి వ్యతిరేకం కాదని..అందరికి సమాన అవకాశాలు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామ స్థాయి నుండి OBC ల గురించి మీటింగులు పెట్టాలని పిలుపునిచ్చారు.
నిజాం రజాకార్లను తరిమి కొట్టిన మనం మన హక్కుల కోసం పోరాడాలని.. మాసమంతా బంగారం ఉన్న మిసమంత అధికారం కావాలని అన్నారు పొన్నం

# వాటా తీసుకుంటాం.. అవసరమైతే లాక్కుంటాం

**మొదటి పేజీ తరువాయి**
కాంగ్రెస్ పార్టీ అన్ని అన్ని వర్గాల పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ లో ఎవరికి దక్కాలో వారికి దక్కుతుందని అన్నారు మహేష్ కుమార్. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దద్దమ్మలగా చూస్తున్నారని అన్నారు. బీజేపీ తూతూ మంత్రంగా సర్వే చేస్తున్నారని... మోదీ కి కనువిప్పు కలగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పిలుపు కేంద్రానికి తెలియాలని అన్నారు.

55 శాతం పైగా బీసీలను సర్పంచ్ లను చేశామని.. మాట ఇచ్చి వెనుకకి పోయే పార్టీ కాదని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి వర్గంలో ,ఎమ్మెల్సీలలో కార్పొరేషన్ లలో బీసీల సంఖ్య పెంచుతామని అన్నారు. దేశ వ్యాప్తంగా సర్వే రానున్న రోజుల్లో మేమే చేసుకుంటామని.. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని.. అన్ని వర్గాల రావలసిన వాట రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇస్తామని అన్నారు మహేష్ కుమార్ గౌడ్.
కొద్ది రోజులు కులాలు పక్కన పెట్టి బీసీలు అంతా ఏకమవ్వాలని... అప్పుడు మన ఇంటికి మన హక్కులు వస్తాయని అన్నారు. మన సమస్య వచ్చినప్పుడు ఏకం అవ్వాలని.. ఇది మన సమస్య భవిష్యత్తు తరాల వారికోసం పోరాడాలని అన్నారు.

# శంషాబాద్‌లో ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

**హైదరాబాద్:**
శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి ప్రమాదం తప్పింది. పుణె నుంచి వస్తోన్న ఇండిగో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీంతో ఇండిగో 6ఇ352 విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.




పైలట్ సూచనతో విమానాన్ని నిపుణుల బృందం తనిఖీ చేసింది. విమానం చండీగఢ్ వెళ్లాల్సి ఉండగా అధికారులు.. ఆ సర్వీసును రద్దు చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 05, 2026
www.trinetnews.com

# ఏపీలో ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు

- రూ.3,600 కోట్లతో మూడు లక్షల గృహాల నిర్మాణానికి శ్రీకారం
- దేశంలోనే తొలి 3డీ ప్రింటెడ్ గృహ నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం
- మరో ఆరు లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ హామీ
- మోదీ--చంద్రబాబు నాయకత్వంలో ఏపీ నంబర్‌వన్‌గా ఎదుగుతుందని వెల్లడి



**గుంటూరు, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు అందిస్తామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రకటించారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ 2.0 కింద మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టారు. రూ.3,600 కోట్ల వ్యయంతో ఈ గృహాలను నిర్మించనున్నారు.అదేవిధంగా బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో రూ.14 కోట్లతో నిర్మించనున్న 177 గృహాలతో కూడిన దేశంలోని తొలి 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ హౌసింగ్ పైలట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 360 డిగ్రీల అభివృద్ధి జరుగుతోందని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

### 76 వేలు కాదు.. మూడు లక్షల ఇళ్లు

ఆంధ్రప్రదేశ్‌కు మొదట 76 వేల ఇళ్లు మాత్రమే కేటాయించాలని తన శాఖ అధికారులు సూచించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరడంతో ప్రధాని మోదీ ఆశీస్సులతో మూడు లక్షల పక్కా ఇళ్లకు తొలి విడత నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. "మరో ఆరు లక్షల ఇళ్లు కావాలని చంద్రబాబు కోరారు. ముందుగా ఈ మూడు లక్షల ఇళ్లను పూర్తి చేయండి. ఆ వెంటనే మరో మూడు లక్షలు, అనంతరం ఇంకో మూడు లక్షల ఇళ్లను మంజూరు చేస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో పక్కా ఇల్లు లేని ఒక్క పేద కుటుంబం కూడా ఉండకూడదు" అని శివరాజ్‌సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

### ఆరు నెలల్లో 3డీ గృహాలు

బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో చేపడుతున్న 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ప్రాజెక్టు దేశ గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పునకు నాంది పలుకుతుందని కేంద్ర మంత్రి చెప్పారు. అధునాతన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించే ఈ ఇళ్లను ఆరు నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సంప్రదాయ నిర్మాణాలతో పోలిస్తే సమయం, ఖర్చు, శ్రమ ఆదా కావడంతోపాటు ఇళ్లు మరింత దృఢంగా ఉంటాయని వివరించారు.

### అమరావతి నుంచి పోలవరం వరకు అభివృద్ధి

మోదీ దార్శనికత, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ వందశాతం నిధులతో వేగంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్ర కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తుందన్నారు.

### రైతులకు ఏటా రూ.20 వేల సాయం

కేంద్ర ప్రభుత్వం పీఎం--కిసాన్ సమ్మాన్ నిధి కింద అందిస్తున్న రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రూ.14 వేలు జత చేస్తోందని తెలిపారు. దీనివల్ల రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. పండ్లు, పూలు, కూరగాయలు, ఔషధ పంటల సాగులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.రాష్ట్రంలో ఇప్పటికే 23 లక్షల మంది మహిళలు 'లక్షాధికారి దీదీలు'గా ఎదిగారని, ఈ సంఖ్యను 60 లక్షలకు పెంచడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### అక్టోబర్ 15న జాతీయ సరస్ మేళా

దేశ చరిత్రలో తొలిసారిగా ఢిల్లీ వెలుపల జాతీయ 'సరస్ మేళా'ను అక్టోబర్ 15న ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతిభ, ఉత్పత్తులను ప్రదర్శించే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని తెలిపారు.

### "ఏపీకి కూడా నేను మామనే"

సభలో శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలుగులో ప్రసంగించి ప్రజలను ఆకట్టుకున్నారు. "తెలుగు భాష తేనె కంటే తీయనిది. జ్ఞానం, విజ్ఞానం, ప్రతిభ, గొప్ప సంప్రదాయాలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. మధ్యప్రదేశ్‌కు నేను మామనైతే, ఆంధ్రప్రదేశ్‌కు కూడా మామనే. ప్రజలకు సేవ చేయడమే భగవంతుడిని పూజించడం" అని వ్యాఖ్యానించారు. ఆయన తెలుగు ప్రసంగానికి సభికుల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మొదట ప్రతిపాదించిన 75 వేల ఇళ్లకు బదులుగా మూడు లక్షల గృహాలను మంజూరు చేసిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మూడు లక్షల ఇళ్ల మంజూరు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అందించిన గొప్ప బహుమతిగా అభివర్ణించారు.కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రజాప్రతినిధులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల విశ్వాసానికి సుపరిపాలనే అదృశ్య మౌలిక వసతి

- కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ పాలనకు సంరక్షకులు
- సాంకేతికత నిర్ణయాలను మార్చగలదు.. నిజాయతీ, జవాబుదారీతనం మాత్రం మనుషుల చేతుల్లోనే
- ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):** పెట్టుబడిదారుల విశ్వాసాన్ని నిరంతరం నిలబెట్టే అదృశ్య మౌలిక వసతి సుపరిపాలనేనని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) 58వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ప్రసంగించారు.ఐసీఎస్ఐ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, పారదర్శకమైన, నైతికమైన, సమ్మిళిత కార్పొరేట్ పాలనను బలోపేతం చేయడంలో సంస్థ దాదాపు ఆరు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తోందని ప్రశంసించారు.కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ పాలనకు సంరక్షకులని, భారతీయ పరిశ్రమల విశ్వాస వ్యవస్థకు కేంద్రబిందువుగా నిలుస్తున్నారని తెలిపారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ఐసీఎస్ఐ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) కీలక సంస్థాగత స్తంభాలని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం నిర్ణయాలు తీసుకునే విధానాన్ని మార్చగలదని, అయితే నిజాయతీ, నైతికత, జవాబుదారీతనం ఎప్పటికీ మానవ విలువలుగానే కొనసాగుతాయని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. కార్పొరేట్ రంగంలో ప్రజలు, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించేందుకు పారదర్శకతతో కూడిన బాధ్యతాయుత పాలన అత్యంత అవసరమని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థులకు విందు ఇచ్చిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

- జమ్మూ వైద్య కళాశాల విద్యార్థులతో ఢిల్లీలో ఆత్మీయ సమ్మేళనం
- వైద్య ఆచార్యుడిగా పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్న కేంద్రమంత్రి
- ప్రముఖ ఆసుపత్రుల్లో ఉన్నత స్థానాల్లో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):** కేంద్ర శాస్త్ర, సాంకేతికత, భూవిజ్ఞాన శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఢిల్లీలో నివసిస్తున్న జమ్మూకు చెందిన వైద్య కళాశాల పూర్వ విద్యార్థులకు ఆదివారం విందు ఇచ్చారు.న్యూఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నవారిలో అత్యధికులు జమ్మూ ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థులే. జితేంద్రసింగ్ మెడిసిన్, మధుమేహ వైద్య ఆచార్యుడిగా పనిచేసిన సమయంలో వీరిలో పలువురు ఆయన వద్ద విద్యనభ్యసించారు.ప్రస్తుతం ఈ పూర్వ విద్యార్థులు ఢిల్లీ--ఎన్‌సీఆర్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ ఆసుపత్రులు, వైద్య విద్యాసంస్థల్లో సీనియర్ వైద్యులు, అధ్యాపకులు, పరిపాలనా అధికారులుగా సేవలందిస్తున్నారు.పూర్తిస్థాయిలో ప్రజా జీవితంలోకి ప్రవేశించడానికి ముందు జమ్మూ ప్రభుత్వ వైద్య కళాశాలతో తనకున్న అనుబంధాన్ని జితేంద్రసింగ్ గుర్తుచేసుకున్నారు. తన పూర్వ విద్యార్థులు వృత్తి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పూర్వ విద్యార్థులు తమ వృత్తిపరమైన ప్రయాణాలను వివరించడంతోపాటు కళాశాల తరగతి గది జ్ఞాపకాలను గురువుతో పంచుకున్నారు.విభిన్న వైద్య విభాగాల నిపుణులుఈ సమ్మేళనంలో జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, పల్మనరీ మెడిసిన్, ఆంకాలజీ, సైకియాట్రీ, ఫార్మకాలజీ, పీడియాట్రిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, రేడియాలజీ, ఆఫ్తాల్మాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆసుపత్రి పరిపాలన తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ యాసిర్ ఇస్లాం, నోయిడాకు చెందిన డాక్టర్ సుంబుల్ ఎరుమ్, ఆర్ఎంఎల్ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ సుజాత థాపా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ లహ్డోల్, లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అఖిల్, మ్యాక్స్ ఆసుపత్రి ఆంకాలజిస్ట్ డాక్టర్ అతుల్, జీఐఎంఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏక్తా అరోరా పాల్గొన్నారు.అలాగే డాక్టర్ సంజయ్ ఘోతేదార్, డాక్టర్ శిఖా మహాజన్, డాక్టర్ హీనా కుద్యార్, డాక్టర్ హిమానీ కుద్యార్, డాక్టర్ అశ్వనీ, ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ గగన్, డాక్టర్ నవీ గుప్తా, డాక్టర్ శివానీ దేశ్వాల్, డాక్టర్ ఆశిష్ మహాజన్, డాక్టర్ రింకీ ఆనంద్ గుప్తా, డాక్టర్ అభిషేక్ చంద్ర గుప్తా, డాక్టర్ అంకుష్ శర్మ, డాక్టర్ ఎస్.పి. బయోత్రా, డాక్టర్ నమితా కౌల్ తదితరులు హాజరయ్యారు.విద్యార్థుల విజయమే గురువుకు సంతృప్తితన వద్ద చదువుకున్న విద్యార్థులు జీవితంలో పురోగతి సాధించి, ఉన్నత పదవులకు చేరుకొని, సమాజానికి అర్థవంతమైన సేవలందించడం ఒక గురువుకు లభించే గొప్ప సంతృప్తుల్లో ఒకటని జితేంద్రసింగ్ పేర్కొన్నారు. తన పూర్వ విద్యార్థుల విజయాలు, వైద్య రంగానికి వారు అందిస్తున్న సేవలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువుతో కళాశాల రోజుల జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ వైద్య విద్యకు బలమైన పునాది వేసి, వృత్తి జీవితానికి మార్గదర్శనం చేసిన జితేంద్రసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనంగా సాగిన ఈ విందు కార్యక్రమం వారి విద్యార్థి జీవితం, వృత్తిపరమైన విజయాలను గుర్తుచేసే వేదికగా నిలిచింది.

# సింగీతం శ్రీనివాసరావు గారు కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి....మా అధ్యక్షుడు మంచు విష్ణు

ఈ నష్టం నాకు చాలా వ్యక్తిగతంగా అనిపిస్తోంది.నేను ఎదుగుతున్న రోజుల్లో సింగీతం శ్రీనివాసరావు గారు నాకు ఇష్టమైన దర్శకులలో ఒకరు. ఆయన సినిమాల వెనుక ఉన్న కళాత్మకతను నేను పూర్తిగా అర్థం చేసుకోకముందే, వాటిని ఎంతో ఆశ్చర్యంతో చూసేవాడిని. నేను పెద్దయ్యాక, సినిమా రంగంలో భాగమైన కొద్దీ, ఆయనపై నా అభిమానం మరింత బలపడింది.ఆయన సినిమాను నిజంగా ప్రేమించిన వ్యక్తి. తన ఊహలలో నిర్భయంగా ఉంటూ, నిరంతరం ప్రయోగాలు చేస్తూ, ఏ ఒక్క జానర్‌కు గానీ, ఫార్ములాకు గానీ తనను తాను పరిమితం చేసుకోలేదు. ఆయన తీసిన ప్రతి సినిమా మనకు ఏదో ఒకటి నేర్పుతుంది. ప్రతి సినిమా ఒక పాఠ్యపుస్తకం లాంటిది.నాకు, సినిమాల మాయాజాలంతో నన్ను ప్రేమలో పడేలా చేసిన దర్శకులలో ఆయన ఎప్పటికీ ఒకరిగా నిలిచిపోతారు.మనం ఒక నిజమైన దిగ్గజాన్ని కోల్పోయాము, కానీ ఆయన సినిమా చిరకాలం నిలిచి, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.

# అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక



**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 4:** అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా ప్రతి జిల్లా నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ట్రస్ట్ అభివృద్ధికి, అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాల విస్తరణకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా శబరిమలలో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమం గురించి సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అయ్యప్ప భక్తులకు నిరంతర సేవ అందించేలా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు.

నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బొబ్బర్ల సురేష్ స్వామి, ప్రధాన కార్యదర్శి గుత్త చంద్రశేఖర్ గురుస్వామి, కోశాధికారి పృథ్వి స్వామి ఉపాధ్యక్షులు బుర్ల శ్రీనివాస్, ఆకుల వెంకటేష్, కంచోజు సత్యనారాయణ మంత నరేంద్ర చారి, సహాయ కార్యదర్శులు అమరేంద్ర చారి, వెల్ది నాగరాజు, ప్రాంతీయ కార్యదర్శులు:

నరసింహారావు, పల్లె నిఖిల్, నాల్ల నరసింహారావు, మణిపుత్ర మహేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో

గురు స్వాములు డా. బ్యాళ్ళ ఈశ్వర్, రుద్ర కోటేశ్వరరావు గురుస్వామి సిద్దు గురుస్వామి ట్రస్ట్ మెంబర్స్ పాల్గొన్నారు .

# రోస్టర్ విధానాన్ని సవరించాలి..

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4 :**





ఎస్సీ రిజర్వేషన్లలో అమలవుతున్న రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, చట్టబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించేలా సవరణలు చేయాలని మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో 'మాలల మహాగర్జన సభ' నిర్వహించారు. మందాల భాస్కర్ ఆధ్వర్యంలో, మాదాసు రాహుల్ రావు, నామ సైదులు అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు హాజరయ్యారు. సభకు 2,500 మందికిపైగా హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భాగ్యరెడ్డి వర్మ, పి.వి. రావు చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రొఫెసర్లు హరగోపాల్, లింబాద్రి, కొండా నాగేశ్వరరావు, మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత రోస్టర్ విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని కోరారు. తెలంగాణలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను గ్రూప్–1కు 1 శాతం, గ్రూప్–2కు 9 శాతం, గ్రూప్–3కు 5 శాతంగా వర్గీకరించారని, గ్రూప్–3లో 26 కులాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ పోస్టుల భర్తీలో గ్రూప్–3కు ప్రాతినిధ్యం తగ్గకుండా తొలి 20 రోస్టర్ పాయింట్లలోనే తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత నియామకాలు, విద్యా ప్రవేశాల్లో గ్రూప్–3 ప్రాతినిధ్యంపై ప్రభుత్వం గణాంకాలు వెల్లడించి, లోటు ఉంటే భర్తీ చేయాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీసిటీ ప్రమాదంపై మంత్రి నారాయణ దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి నారాయణ

### టిల్ హెల్త్‌కేర్ బాయిలర్ పేలుడు ఘటనపై మంత్రి నారాయణ విచారం

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశం

శ్రీసిటీలోని టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో బాయిలర్ పేలిన ఘటనపై రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..ఈ ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లాల అధికారులను ఆదేశించడమే కాకుండా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# పల్నాడు జడ్పీ చైర్మన్ రేసులో ముగ్గురు టీడీపీ నేతలు



పల్నాడు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి టీడీపీ నుంచి ముగ్గురు నేతల పేర్లు తుది పరిశీలనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పీ చైర్మన్ పదవిపై టీడీపీలో ఆసక్తి నెలకొంది. తుది రేసులో నరసరావుపేట నియోజకవర్గం జొన్నలగడ్డకు చెందిన నల్లపాటి రామచంద్రప్రసాద్,(రాము )చిలకలూరిపేట నియోజకవర్గం ఎండుగుంపాలెంకు చెందిన నందిగం శ్రీనివాసరావు, మాచర్ల నియోజకవర్గం శిరిగిరిపాడుకు చెందిన కుర్రి శివారెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం, పార్టీతో ఉన్న అనుబంధం, స్థానిక రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురిలో ఎవరికి అవకాశం దక్కనుందనే అంశంపై టీడీపీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అధికారికంగా పార్టీ నుంచి ప్రకటన వెలువడే వరకు దీనిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీ బిడ్డకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

ఇచ్చిన మాటకు కట్టుబడి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మానవత్వం చాటుకున్నారు. ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.రాఘవపురంకు చెందిన రాజులపాటి రామకృష్ణ తాటిచెట్టుపై నుంచి పడి వెన్నుముకకు తీవ్ర గాయాలై మంచానికే పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకటరాజు ఆయనను పరామర్శించి సొంతంగా రూ.50 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం స్థానిక నాయకుల ద్వారా ఆ మొత్తాన్ని అందజేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.లక్ష చెక్కును మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు.తదనంతరం మండల బీసీ నాయకులు రామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే అండగా ఉన్నారని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, బీసీ సమాఖ్య ఉపాధ్యక్షులు కంపసాటి రామకృష్ణ, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మట్టా శ్రీను, మండల గౌడ సంఘం అధ్యక్షులు మిడత రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బోట్ల సాయి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 05, 2026
www.trinetnews.com

# సైబర్ నేరాలు అండ్ బాలలపై ఆన్ లైన్ వేధింపులు

- బాలల అక్రమ రవాణా అండ్ శిశువుల విక్రయం " అనే పుస్తకాలు ఆవిష్కరణ
- ఉచిత న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చడంలో పారా లీగల్ వాలంటీర్ల పాత్ర కీలకం
- -సుప్రీం కోర్టు న్యాయమూర్తి,
- మరియు నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్,




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:** నల్సా సౌత్ జోన్ రీజినల్ సదస్సు రెండో రోజు సాంకేతిక సదస్సులో జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రసంగిస్తూ, 'సురక్షిత డిజిటల్ బాల్యం: నివారణ, అవగాహన కమ్యూనిటీ ఆధారిత చట్టపరమైన రక్షణ' అనే ప్రధాన అంశంపై, అందులో భాగంగా 'సురక్షిత డిజిటల్ బాల్య నిర్మాణం: అవగాహన మరియు నివారణ నుండి రక్షణ వైపు' అనే ఉప అంశంపై సమగ్రంగా వివరించారు. బాల్యానికి రక్షణ కల్పించే బాధ్యత ఇకపై ఇళ్లు, తరగతి గదులు లేదా పరిసర ప్రాంతాలకే పరిమితం కాదని, నేడు డిజిటల్ ప్రపంచం చిన్నారి జీవితంలో అంతర్భాగంగా మారినందున సమాజ రక్షణ బాధ్యత సైబర్ ప్రపంచానికి కూడా విస్తరించాలని ఆయన ఉద్ఘాటించారు. నల్సా సంక్షేమ పథకాల తెలుగు సంచికను ఆవిష్కరించడాన్ని ఆయన స్వాగతిస్తూ, లబ్ధిదారులకు అర్థమయ్యే స్థానిక భాషలో అందుబాటులో లేనప్పుడు ఏ పథకమైనా కేవలం కాగితాలకే పరిమితమవుతుందని, ప్రజలకు అర్థమయ్యే వాడుక భాషలో సమాచారం అందినప్పుడే న్యాయపరమైన అవగాహనకు నిజమైన సార్థకత చేకూరుతుందని ప్రశంసించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని గుర్తుచేస్తూ, "ప్రతి చిన్నారి కూడా భగవంతుడు ఇంకా మానవుడి పట్ల నిరాశ చెందలేదనే సందేశంతోనే జన్మిస్తాడు" అని, డిజిటల్ యుగంలో ఆ పవిత్ర నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కేవలం క్రిమినల్ చట్టాల ద్వారా మాత్రమే డిజిటల్ బాల్యాన్ని సంపూర్ణంగా రక్షించలేమని, కుటుంబాలు, పాఠశాలలు, సమాజం, సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లు న్యాయవ్యవస్థల సమన్వయంతో కూడిన నివారణ, రక్షణ, దర్యాప్తు, న్యాయ సహాయం, పునరావాస చర్యలు ఏకకాలంలో సాగాలని స్పష్టం చేశారు. సైబర్ స్పేస్‌లో చిన్నారుల జీవన ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని, ఇంటర్నెట్ ఎన్నో అభ్యసన, సృజనాత్మక అవకాశాలను తెచ్చినప్పటికీ, భౌతికంగా కనిపించని ఆన్‌లైన్ వ్యక్తుల ద్వారా ఆన్‌లైన్ గ్రూమింగ్, సైబర్ స్టాకింగ్, నకిలీ ప్రొఫైళ్లు (ఇంపర్సనేషన్), వ్యక్తిగత చిత్రాల వ్యాప్తి, మానవ అక్రమ రవాణా, చిన్నారుల లైంగిక వేధింపుల సమాచారం (జూూవీ) వంటి తీవ్రమైన ముప్పులు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) ద్వారా సృష్టించే నకిలీ చిత్రాలు, ఇంపర్సనేషన్లు వాస్తవానికి దగ్గరగా ఉంటూ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, సాధారణ గేమింగ్ సంభాషణలు లేదా స్నేహపూర్వక సందేశాలతో మొదలయ్యే పరిచయాలు క్రమంగా విశ్వాసాన్ని దోపిడీగా, బలవంతపు చర్యలుగా మార్చేస్తున్నాయని, సైబర్ బెదిరింపులు, ఆర్థిక మోసాలు ఈ ముప్పును మరింత పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్నెట్ బాల్యానికి శత్రువు కాదని, సాంకేతికతను బాధ్యతాయుతంగా రూపొందించడం, నియంత్రించడం వినియోగించుకోవడమే అసలైన సవాలని చెబుతూ, రక్షణ పేరిట పిల్లలను డిజిటల్ ప్రపంచానికి దూరం చేయకుండా గౌరవప్రదంగా, సురక్షితంగా వారు భాగస్వాములయ్యేలా చూడాలని స్పష్టం చేశారు.

రాజ్యాంగం కల్పించిన గౌరవం, గోప్యత, ప్రత్యేక రక్షణ హక్కులతో పాటు పోక్సో చట్టం (2012), ఐటీ చట్టం (2000), భారతీయ న్యాయ సంహిత (2023), జువైనల్ జస్టిస్ చట్టం (2015), డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం (2023) ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక (ఖచీజ=జ జనరల్ కామెంట్ 25) ద్వారా పిల్లలకు ఆఫ్‌లైన్‌లో లభించే హక్కులన్నీ ఆన్‌లైన్‌లోనూ సమానంగా వర్తిస్తాయని స్పష్టం చేస్తూ, ఈ చట్టపరమైన రక్షణ అవసరమైన ప్రతి చిన్నారికి చేరాలని పిలుపునిచ్చారు.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న మహిళలు, చిన్నారులపై సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ పథకం, ఐ4సి (×4జ) ఆధ్వర్యంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, సెర్ట్-ఇన్ (జజు=ు-×అ) కింద నడుస్తున్న సైబర్ స్వచ్ఛతా కేంద్రం, ఏజఎవతీఅశీర్ మార్గదర్శకాల వంటి ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా న్యాయ సేవాధికార సంస్థలు వారధిగా నిలవాలని ఆయన సూచించారు. పిల్లల తొలి రక్షణ కవచం కుటుంబం, పాఠశాల, సమాజాలేనని, పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని, పిల్లలు భయం లేకుండా మాట్లాడే స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడంతో పాటు వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఫోటోలను ఇతరులతో పంచుకోకుండా అప్రమత్తంగా ఉండేలా నేర్పించాలని చెప్పారు. పిల్లలు సమస్యను చెప్పినప్పుడు వారిని తిట్టడం లేదా నిందించడం చేయకుండా ఓదార్పునిచ్చి అండగా నిలవాలని, మందలింపులు పిల్లలను నిశ్శబ్దంలోకి నెట్టివేస్తాయని, ఆ నిశ్శబ్దాన్నే నేరగాళ్లు ఆసరాగా చేసుకుంటారని హెచ్చరిస్తూ, పర్యవేక్షణ ఎంత ముఖ్యమో పరస్పర విశ్వాసం మరియు సంభాషణ కూడా అంతే కీలకమని పేర్కొన్నారు.

అసురక్షిత ప్రవర్తనను గుర్తించడం, సమ్మతి (జశీఅంఐత్), గోప్యతలపై అవగాహన కల్పించడం మరియు హానికరమైన సమాచారాన్ని నివేదించడంపై పాఠశాలల్లో పిల్లలకు నేర్పించాలని, విచక్షణారహితంగా మందలించని ఉపాధ్యాయులు, కౌన్సిలర్లతో కూడిన స్పష్టమైన ఫిర్యాదుల ప్రక్రియ పాఠశాలల్లో ఉండాలని తెలిపారు.

న్యాయ సేవాధికార సంస్థల చట్టం సెక్షన్ 12(ఎ)

నల్సా 2024 పథకం ద్వారా లభించే ఉచిత న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చడంలో పారా లీగల్ వాలంటీర్ల పాత్ర కీలకమని, వారు దర్యాప్తు అధికారులుగా కాకుండా గ్రూమింగ్, సైబర్ బెదిరింపులను గుర్తించి బాధితులను పోలీసు, సీడబ్ల్యూసీ (జఔఙ), డీసీపీయూ (ణజూఖ), వన్ స్టాప్ సెంటర్లకు అనుసంధానించే సమాచార వారధులుగా పనిచేయాలని ఆదేశించారు. బాధితులైన పిల్లల గుర్తింపు, చిత్రాలు లేదా వివరాలు బయటకు రాకుండా పూర్తి గోప్యతను పాటించడం అత్యవసరమని, లీగల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా పిల్లలపై ఎలాంటి తప్పు లేదన్న భరోసాను కల్పించాలని, ప్యానెల్ లాయర్లకు పిల్లల అనుకూల ప్రాతినిధ్యం, డిజిటల్ ఆధారాలు, బాధితుల పరిహారంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్దేశించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, చైల్డ్‌లైన్ 1098, ఎన్‌సీపీసీఆర్ పోక్సో ఈ-బాక్స్, సైబర్ ఫ్రాడ్ హెల్ప్‌లైన్ 1930, నల్సా లీగల్ ఎయిడ్ 15100 వంటి కీలక హెల్ప్‌లైన్ నంబర్లపై ప్రాంతీయ భాషల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి కూడా అభ్యంతరకర కంటెంట్‌ను తల్లిదండ్రులు లేదా పౌరులు డౌన్‌లోడ్ లేదా ఫార్వర్డ్ చేయకూడదని స్పష్టం చేశారు. కేవలం ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదుతోనో లేదా కోర్టు తీర్పుతోనో వ్యవస్థల బాధ్యత ముగిసిపోదని, ఆన్‌లైన్ దోపిడీ వల్ల పిల్లల చదువు, మానసిక ఆరోగ్యం దెబ్బతింటాయని, కౌన్సెలింగ్, వైద్య సేవలు, విద్యా కొనసాగింపు, ఆర్థిక పరిహారం వంటి పునరావాస చర్యలను దీర్ఘకాలికంగా అందిస్తూ ప్రతి నిర్ణయంలోనూ పిల్లల ఉత్తమ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని ఉద్ఘాటించారు. స్థానిక భాషల్లో న్యాయ చైతన్యం ద్వారా 'నివారణ', పారా లీగల్ వాలంటీర్ల నుంచి పోలీసు, సీడబ్ల్యూసీల వరకు స్పష్టమైన మార్గాల ద్వారా 'రక్షణ', ఫోరెన్సిక్ సమన్వయంతో 'దర్యాప్తు', నిపుణులైన లాయర్ల ద్వారా 'న్యాయ సహాయం', కౌన్సెలింగ్ ద్వారా 'పునరావాసం' కల్పించే సమగ్ర కార్యాచరణను ప్రతి రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు అమలు చేయాలని, వ్యవస్థల ప్రగతి అనేది నియమ నిబంధనల ఆధారంగా కాకుండా సహాయం కోరడంలో పిల్లలకు ఉండే ఆత్మవిశ్వాసంపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రసంగ ముగింపులో నోబెల్ పురస్కార గ్రహీత, చిలీ రచయిత్రి గాబ్రియేలా మిస్ట్రాల్ సూక్తిని ఉటంకిస్తూ---"మన పిల్లలను విస్మరించడం, జీవన జలధారను నిర్లక్ష్యం చేయడమే అత్యంత ఘోరమైన నేరం అని అన్నారు. భారత ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి నీరజ్ వర్మ మాట్లాడుతూ, సైబర్ నేరాల నుండి చిన్నారులను రక్షించడంలో ఎదురవుతున్న చట్టపరమైన అంతరాలు, వ్యవస్థాగత లోపాలు మరియు తీసుకోవాల్సిన విధానపరమైన మార్పులపై సమగ్ర గణాంకాలతో కూడిన విశ్లేషణను సమర్పించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ ) విడుదల చేసిన 'క్రైమ్ ఇన్ ఇండియా 2024' నివేదికను ఉటంకిస్తూ, దేశంలో మొత్తం నేరాలు 10.8% తగ్గినప్పటికీ, చిన్నారులపై జరుగుతున్న నేరాల నమోదులో 46% భారీ పెరుగుదల నమోదైందని ఆయన వెల్లడించారు. చిన్నారులపై నమోదైన సైబర్ నేరాలలో 89% నేరాలు చిన్నారుల లైంగిక వేధింపుల కంటెంట్ (జూూవీ)కు సంబంధించినవేనని, పోక్సో చట్టం క్రింద నమోదవుతున్న కేసులలో 96.6% మంది నిందితులు బాధితులకు ముందే పరిచయమున్న వ్యక్తులేనని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ నేరాలలో 66.4% కేసులు కేరళ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అనే ఐదు రాష్ట్రాల్లోనే నమోదవుతున్నాయని, ఈ ఐదు రాష్ట్రాల్లోనే దేశంలోని 67% సైబర్ పోలీస్ స్టేషన్లు కేంద్రీకృతమై ఉండటమే దీనికి ప్రధాన కారణమని ఆయన వివరించారు. భారతదేశంలోని 800 జిల్లాలకు గాను ప్రస్తుతం కేవలం 441 ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, కాబట్టి ప్రతి జిల్లాలో కనీసం ఒక సైబర్ పోలీస్ స్టేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయడమే మన మొదటి జాతీయ వ్యూహం కావాలని పిలుపునిచ్చారు. పోక్సో చట్టంలోని సెక్షన్లు 4, 6 కింద నమోదైన బాధితులలో 98% మంది బాలికలేనని, అందులోనూ 16 నుండి 18 సంవత్సరాల వయస్సు గలవారు అత్యధికంగా 53% ఉన్నారని గణాంకాల ద్వారా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డీప్‌ఫేక్స్ ద్వారా అసలు చిన్నారి లేకుండానే రూపొందించే సింథటిక్ లేదా మార్ఫింగ్ లైంగిక చిత్రాలు పెను సవాలుగా మారాయని, మన ప్రస్తుత చట్టాలలో ఈ అంశంపై స్పష్టమైన శిక్షా నిబంధనలు లేకపోవడం అత్యంత ప్రమాదకరమైన చట్టపరమైన లోపమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టెలికాం రంగంలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ, 1995లో 2+ నుండి నేడు గ్రామాల వరకు 4+, జిల్లాలన్నింటికీ 5+ విస్తరించిందని, 2030 నాటికి 1 ఎజీబీ వేగంతో 6+ అందుబాటులోకి రానుందని, దీని ద్వారా ఏఆర్/వీఆర్ (ూ=/ఓ=) దుర్వినియోగం, క్షణాల్లో వాస్తవంగా కనిపించే సింథటిక్ మీడియా తయారీ వంటి ప్రమాదాలు పెరుగుతాయని హెచ్చరించారు. దేశంలో 120 కోట్ల మంది ప్రజలు 4+ లేదా 5+ ఇంటర్నెట్‌ను వాడుతున్నారని, 2014లో జీబీ డేటా ధర ?269 ఉండగా నేడు అది ?8కి పడిపోయిందని, ఒక్కో వినియోగదారుడు సగటున నెలకు 27 జీబీ డేటాను వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్, సెర్ట్-ఇన్, సీడబ్ల్యూసీ, రాష్ట్ర సైబర్ సెల్స్ వంటి సంస్థలు వేర్వేరుగా పనిచేస్తున్నాయని, చిన్నారులు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఒకే ఒక్క సమీకృత పోర్టల్ లేదా వ్యవస్థ లేకపోవడం పెద్ద లోపమని చెప్పారు. సరిహద్దు రహిత డిజిటల్ నేరాలను దర్యాప్తు చేయడంలో ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల వద్ద డిక్రిప్షన్ కీలు లేకపోవడం, ఎంలాట్ (మీూూ) ఒప్పందాల ద్వారా ఆధారాలు సేకరించడంలో తీవ్ర జాప్యం జరగడం, ఐటీ చట్టం సెక్షన్ 79 ద్వారా లభిస్తున్న 'సేఫ్ హార్బర్' రక్షణ ప్లాట్‌ఫారమ్‌లకు బాధ్యత లేకుండా చేస్తోందని ఆయన విమర్శించారు. సైబర్ నేరాలను సమర్థవంతంగా విచారించేందుకు ప్రత్యేక సైబర్ ప్రాసిక్యూషన్ క్యాడర్, సైబర్ ఇన్వెస్టిగేషన్ క్యాడర్ లేకపోవడం, సైబర్ బెదిరింపులు మరియు సెక్స్‌టార్షన్‌లకు స్పష్టమైన చట్టపరమైన నిర్వచనాలు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. అంతర్జాతీయ చట్టాలను ఉదాహరిస్తూ, ఆస్ట్రేలియా, యూకే అమలు చేస్తున్న "సేఫ్టీ బై డిజైన్", "కంటెంట్ ఏజ్ గేటింగ్", అమెరికా అమలు చేస్తున్న కేంద్రీకృత క్లియరింగ్ హౌస్ విధానాల తరహా నిబంధనలు భారత చట్టాలలో ఇప్పటికీ కొరవడ్డాయని తెలిపారు.

న్యాయస్థానాల వ్యాఖ్యానాలపై ఆధారపడకుండా, యూకే 1978 నాటి బాలల రక్షణ చట్టం తరహాలో సింథటిక్ మీడియా మరియు నకిలీ చిత్రాలను (సూడో ఫోటో(గ్రాఫ్స్) స్పష్టంగా చట్టంలోనే చేరుస్తూ సీఎస్ఏఎం (జూూవీ) నిర్వచనాన్ని సవరించాలని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు తట్టుకునేలా టెక్నాలజీ-న్యూట్రల్ చట్టాలు రూపొందించడం, ప్లాట్‌ఫారమ్‌లకు చట్టబద్ధమైన బాధ్యతలు విధించడం, చిన్నారులపై నేరాలను ప్రత్యేకంగా విభజించడం అనే 5 ప్రాథమిక సూత్రాలను ఆయన ప్రతిపాదించారు. ఐక్యరాజ్యసమితి 2026 ఆగస్టు నివేదికను ఉటంకిస్తూ, యూజర్లను కట్టిపడేసే "అటెన్షన్ ఎకానమీ" నమూనా నుండి ప్లాట్‌ఫామ్‌లు వైదొలగాలని, పరిశోధనలకు అవసరమైన డేటాను పారదర్శకంగా పంచుకోవాలని పేర్కొన్నారు.

నల్సా ఆధ్వర్యంలో మూడు కీలక సంస్కరణలను చేపట్టాలని ప్రతిపాదించారు. అన్ని పోర్టళ్లను ఏకీకృతం చేస్తూ చిన్నారుల కోసం 'ఒకే జాతీయ సైబర్ పోర్టల్' ఏర్పాటు చేయడం, 112, 1930, 1098 హెల్ప్‌లైన్లను సమన్వయం చేస్తూ 'ఒకే ఉమ్మడి హెల్ప్‌లైన్' నిర్వహించడం, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ద్వారా చిన్నారులపై జరిగే సైబర్ నేరాల విచారణను నిరంతరం పర్యవేక్షించడం చేయాలని స్పష్టం చేశారు.

# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**స్కూళ్ల ఆధునికీకరణ, బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**మెప్మా ద్వారా మధిర పట్టణంలో 10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం**



ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్య వస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మధిర నియోజకవర్గంలో 9 స్కూళ్లను ఆధునికీకరించి అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దాలని 57 కోట్ల 69 లక్షల రూపాయలను మంజూరు చేశామని, ఆధునికీకరణ, సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు.

రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేసి రవాణా సౌకర్యాన్ని సులభతరం చేయాలన్నారు. బ్రిడ్జిల నిర్మాణం ఆలస్యమైతే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10,000 మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న పనుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తే, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

రహదారుల విస్తరణ, వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు వేగంగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్తంభాల తొలగింపు పనులతో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.

భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజా ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. రిసర్వే ప్రక్రియ తర్వాత రికార్డుల నమోదు జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సి ఈ గౌతం రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు (ఖణఔూ) ఫేజ్--××లో భాగంగా నాసర్లపల్లి నుంచి గోడకొండ్ల వరకు ఉన్న 2375 ఎంఎం దయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌పై దెబ్బతిన్న ఎంఎస్ ఎయిర్ టీస్, వాల్వుల మార్పిడి, అలాగే స్కవర్ పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీ నివారణ పనులు చేపట్టనున్నారు.

ఈ పనులు తేది: 05.10.2026, సోమవారం ఉదయం 6 గంటల నుంచి తేదీ 06.10.2026 మంగళ వారం సాయంత్రం 6 గంటలకు చేపడతారు.

కావున ఈ 36 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పూర్తిగా లేదా పాక్షికంగానూ.. మరికొన్ని ప్రాంతాల్లో లో - ప్రెషర్ తో నీటిసరఫరా జరిగే అవకాశం ఉంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

ఆదిబట్ల, కమ్మగూడ, గుర్రంగూడ, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, అల్కాపురి, బీరప్పగడ్డ, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకట్‌రెడ్డి నగర్, ఉప్పల్, నాచారం, హెచ్‌ఎంటీ నగర్, తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట్ (పాక్షికం), హస్మత్‌పేట్, ప్రకాశ్‌నగర్, మేకలమండి, భోలక్‌పూర్ (పాక్షికం), పద్మారావునగర్, బేగంపేట్, సౌత్ సెంట్రల్ రైల్వే, ఎంఈఎస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, లాలాగూడ, అడ్డగుట్ట, పట్టిగడ్డ, నల్లగుట్ట, గౌతమ్‌నగర్, ఫిరోజ్‌గూడ, బన్సీలాల్‌పేట్, రాంగోపాల్‌పేట్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ, వైశాలీనగర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్, ఏఆర్‌సీఐ, బాలాపూర్, మైసారం, బార్కాస్, ఎన్‌పీఏ, శంషాబాద్, మధుబన్, ప్రశాసన్‌నగర్ (పాక్షికం).కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# నూకాలమ్మను దర్శించుకున్న హోంమంత్రి అనిత

అనకాపల్లి పట్టణం: అనకాపల్లిలోని నూకాలమ్మ అమ్మవారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆమెకు దేవాదాయ శాఖ అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం హోంమంత్రి అనితకు పండితులు వేదాశీర్వచనం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కూటమి నేతలు హోం మంత్రి వెంట ఉన్నారు.



# అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం: ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం : నిరంకుశ, అరాచక పాలనకు వ్యతిరేకంగా కూటమిలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైకాపా నుంచి 36 కుటుంబాలు తెదేపా, భాజపాలో చేరాయి. తెదేపాలో చేరిన 26 కుటుంబాలకు ఆ పార్టీ అనపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి మనోజ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాజపాలో చేరిన 10 కుటుంబాలకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 15 రోజుల క్రితం పెదపర్తి గ్రామం నుంచే 22 కుటుంబాలు కూటమిలో చేరాయని, ఇప్పుడు మరో 36 కుటుంబాలు కూటమిలో చేరడం శుభపరిణామం అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. తెదేపా, భాజపా, జనసేన పార్టీలు పూర్తి సమన్వయంతో, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • నాణ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 05, 2026
www.trinetnews.com

# మట్టి రోడ్లకు మహర్దశ..

- అశ్వరావుపేటలో అభివృద్ధి జోరు!
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. పనుల పూర్తికి వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ప్రత్యేక చొరవ!
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలతో సీసీ రోడ్ల పనులకు వేగం.. బతుకమ్మకు ముందే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన





ప్రజల సమస్యలే ప్రథమ ప్రాధాన్యం అభివృద్ధి పనులే అసలైన ప్రజాసేవకు నిదర్శనం! అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తూ, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నారు.

ప్రజల ఇబ్బందులపై వెంటనే స్పందన.. జూపల్లి రమేష్ బాబు చొరవతో పనుల వేగవంతం!

అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయితే కాలనీ ప్రవేశ ద్వారం వద్ద సుమారు 20 మీటర్ల మేర రోడ్డు పనులు మిగిలి ఉండటాన్ని గుర్తించిన వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

కాలనీలో దాదాపు అన్ని రోడ్లు పూర్తయినా, ప్రవేశ ద్వారం వద్ద కొంత పని మిగిలి ఉంటే ప్రజలకు ఇబ్బంది తప్పదు. ఈ విషయాన్ని గుర్తించి అసంపూర్తి పనులపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే తన చొరవను జూపల్లి రమేష్ బాబు చాటుకున్నారు.

బతుకమ్మ ఆడపడుచులకు ఇబ్బందులు వద్దు.. పండుగకు ముందే పనులు పూర్తి చేయాలి!

20వ వార్డు డ్రైవర్స్ కాలనీలో కనకదుర్గమ్మ తల్లి ఆలయం పక్కన సీసీ రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. దసరా, బతుకమ్మ వేడుకల నేపథ్యంలో మహిళలు, ఆడపడుచులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మరోసారి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. నవరాత్రులు ప్రారంభమయ్యే మొదటి రోజు నాటికే మిగిలిన రోడ్డు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పండుగల సమయంలో మహిళలు బతుకమ్మ ఆడేందుకు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.

అభివృద్ధి పనులతో పాటు పండుగల వేళ ప్రజల సౌకర్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అనే విధంగా జూపల్లి రమేష్ బాబు తీసుకున్న చొరవ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

మాటలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ!

అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మితమైతే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వర్షాకాలంలో ఎదురయ్యే రహదారి ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం.. అసంపూర్తి పనులపై అధికారులను అప్రమత్తం చేయడం.. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం.. ఈ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలనే లక్ష్యంతో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, 10వ వార్డు హ్యాట్రిక్ కౌన్సిలర్ మిండా హరిబాబు, 20వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె. నూర్జహాన్, విజయ్ కుమార్ రెడ్డి, కానూరి మోహన్ రావు, ఎస్.కె. సైదు బాజీ, దండ బత్తుల రమేష్, దోరేపల్లి కరుణాకర్, దాబా రాజు, దేరంగుల చంటి, కిషోర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చేయాలి...

- దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి... టి జి ఎస్ జిల్లా నాయకుడు వాంకుడోతు వీరు నాయక్
- దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి... టిజిఎస్ నాయకులు



మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న గిరిజన వృద్ధ దంపతులు మడకం రాజులు, భద్రమ్మ ల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న గిరిజనేతరులు, కుమారి, తన్నీరు శ్రీకాంత్, యలమంచిలి సునీల్, తన్నీరు రాములు, రాణి లపై చర్యలు తీసుకోని గిరిజన వృద్ధ దంపతులను న్యాయం చేయాలని సుందరయ్య నగర్ గిరిజన నాయకులు డిమాండ్ చేసారు. ఆదివారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ లో బాధిత వృద్ధ దంపతులతో కలిసి స్థానిక గిరిజన మహిళలు శ్యామల, కాంతమ్మ, గడ్డం లలిత, పూనేం లక్ష్మీ, ధారా ప్రవల్లిక, నీలం నాగేష్, ధారా బాలరాజు, ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన వృద్ధ దంపతుల దిన పరిస్థితిని చూసిన స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే గారు, ఐటిడిఎ ద్వారా వృద్ధ దంపతులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేస్తున్న క్రమంలో పక్కనే స్థలంలో ఉన్న కుమారి, మరియు శ్రీకాంత్, యలమంచిలి సునీల్ కుమార్ లు ఈ నెల 2వ తేదీన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకొని గిరిజన వృద్ధ దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఈ విషయమై అదేరోజు బాధితులు ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి హద్దులు చూపించి, వెళ్లారు. పోలీసులు తెలిపిన ప్రకారం మరల ఈ రోజు ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో వారు వచ్చి అడ్డుకోవడం తోపాటు మడకం రాజులు పై దౌర్జన్యం చేస్తుండగా పక్కనే ఉన్న వార్డు మెంబర్ అయిన వీరు నాయక్ వచ్చి ఏమైనా ఉంటే మాట్లాడుకోవాలి అని చెప్పడంతో వీరు నాయక్ ను కులం పేరు తో దూషించి పై ముగ్గురు కలిసి దాడి చేశారు. అలాగే పక్కనే ఉన్న గిరిజనులు తెల్లం శ్యామల, కాంతమ్మ లను, కులం పేరుతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గిరిజన వృద్ధ దంపతుల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోని, గిరిజనులు అయిన శ్యామల, కాంతమ్మ, వీరు నాయక్ ని కులం పేరుతో దూషించి దాడి చేసి గాయ పరిచిన , సునీల్, కుమారి , శ్రీకాంత్, రాములు, రాణి ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.స్థానిక అధికారులు స్పందించి గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చెయ్యాలి అని డిమాండ్ చేసారు.

## పరిగిలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం



పరిగిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ నంబర్ వన్ పాఠశాల 2003--04 బ్యాచ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు,వార్డు సభ్యులుగా ఎన్నికైన బ్యాచ్ మిత్రులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బ్యాచ్ మిత్రులంతా పాల్గొని పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ,తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. అనంతరం మిత్రులంతా కలిసి సహపంక్తి భోజనం చేసి, ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమం స్నేహం,ఐక్యత, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచింది.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**

**కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్డీవోలు, మండల స్థాయిలో మండల అధికారులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## అర్హత కలిగిన పట్టాభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్**



చౌడాపూర్ మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ కోరారు. ఓటరు నమోదుకు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకొని అవసరమైన డిగ్రీ ఉత్తీర్ణతకు సంబంధించిన ధ్రువపత్రాలు ఇతర అవసరమైన పత్రాలను జతచేసి సంబంధిత అధికారులకు సమర్పించాలి. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువులోగా తమ పేరును పట్టభద్రుల ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి అని తెలిపారు.

## అంబానగర్‌లో చెట్టు బొంత పురుగుల సమస్యపై స్పందించిన

**బిఆర్ఎస్ నాయకులు మంద జగన్**



అంబానగర్‌లో చెట్టు బొంత పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు బస్తీ పెద్దలకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఉద్యమకారుడు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ అంబానగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్ అక్కడికి చేరుకొని సమస్యను గోపాల్ దృష్టికి తీసుకెళ్లారు జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకింది యాక స్వామి, పిల్లి వెంకటేష్, జక్కా జగన్మోహన్ దాస్, బొడిగె బిక్షపతి, పిల్లి సత్తెమ్మ, శ్రీనివాస్ గౌడ్, పిల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా రవితేజ

**ఏటూరునాగారానికి చెందిన రవితేజ నియామకం**




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఏటూరునాగారానికి చెందిన రవితేజ నియమితులయ్యారు.

ములుగు జిల్లా కలెక్టర్, ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు రవితేజను మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా నియమించినట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రవితేజకు ఈ బాధ్యతలు అప్పగించడంపై ఏటూరునాగారం ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. జిల్లాలో రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.

## ములుగు జిల్లాలో రవాణా సమస్యలు పరిష్కరించాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్**



ములుగు జిల్లాలోని సుదూర ఏజెన్సీ గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో దీర్ఘకాలంగా నెలకొన్న రవాణా సమస్యలను వివరిస్తూ ప్రత్యేక వినతిపత్రాన్ని అందజేశారు.

జిల్లాలోని పలు ఏజెన్సీ మండలాల్లో సరైన రవాణా సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో నడిచినప్ప

## మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్ ని పరామర్శించిన బక్కి వెంకయ్య



చేగుంట మండలం గల పెద్ద శివునూరు గ్రామంలో ఇటీవల చేగుంట మాజీగ్రుజ ముదాం శ్రీనివాస్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని,వారి కుటుంబాన్ని పరామర్శించిన ాజ,ా కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నేనున్నానని ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు తాము పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసి ఎల్లప్పుడూ తమావెంట తోడుంటానని వారిని వారి తండ్రి ఆత్మకు శాంతి భగవంతునికి స్మరించుకున్నారు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో,పులిమామిడి (కిష్టాపూర్)మాజీ సర్పంచ్ దుబ్బాక నియోజకవర్గం దీ=ా నాయకులు నాయిని రాజగోపాల్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారుఉన్నారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిర్భీత
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 05, 2026
www.trinetnews.com

# పలు వార్డుల్లో పర్యటించిన వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్ బాబు మట్టి రోడ్లకు మహర్దశ.. అశ్వరావుపేటలో అభివృద్ధి జోరు

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. పనుల పూర్తికి వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ప్రత్యేక చొరవ!**



అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలతో సీసీ రోడ్ల పనులకు వేగం.. బతుకమ్మకు ముందే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచనప్రజల సమస్యలే ప్రథమ ప్రాధాన్యం.. అభివృద్ధి పనులే అసలైన ప్రజాసేవకు నిదర్శనం! అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తూ, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నారు.ప్రజల ఇబ్బందులపై వెంటనే స్పందన.. జూపల్లి రమేష్ బాబు చొరవతో పనుల వేగవంతం!అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఏఎస్ఆర్ నగర్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయితే కాలనీ ప్రవేశ ద్వారం వద్ద సుమారు 20 మీటర్ల మేర రోడ్డు పనులు మిగిలి ఉండటాన్ని గుర్తించిన వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కాలనీలో దాదాపు అన్ని రోడ్లు పూర్తయినా, ప్రవేశ ద్వారం వద్ద కొంత పని మిగిలి ఉంటే ప్రజలకు ఇబ్బంది తప్పదు. ఈ విషయాన్ని గుర్తించి అసంపూర్తి పనులపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే తన చొరవను జూపల్లి రమేష్ బాబు చాటుకున్నారు.బతుకమ్మ ఆడపడుచులకు ఇబ్బందులు వద్దు.. పండుగకు ముందే పనులు పూర్తి చేయాలి!20వ వార్డు డ్రైవర్స్ కాలనీలో కనకదుర్గమ్మ తల్లి ఆలయం పక్కన సీసీ రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. దసరా, బతుకమ్మ వేడుకల నేపథ్యంలో మహిళలు, ఆడపడుచులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మరోసారి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.నవరాత్రులు ప్రారంభమయ్యే మొదటి రోజు నాటికే మిగిలిన రోడ్డు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పండుగల సమయంలో మహిళలు బతుకమ్మ ఆడేందుకు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.అభివృద్ధి పనులతో పాటు పండుగల వేళ ప్రజల సౌకర్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అనే విధంగా జూపల్లి రమేష్ బాబు తీసుకున్న చొరవ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.మాటలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ!అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మితమైతే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వర్షాకాలంలో ఎదురయ్యే రహదారి ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం.. అసంపూర్తి పనులపై అధికారులను అప్రమత్తం చేయడం.. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం.. ఈ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలనే లక్ష్యంతో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, 10వ వార్డు హ్యాట్రిక్ కౌన్సిలర్ మిండా హరిబాబు, 20వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె. నూర్జహాన్, విజయ్ కుమార్ రెడ్డి, కానూరి మోహన్ రావు, ఎస్.కె. సైదు బాజీ, దండ బత్తుల రమేష్, దోరేపల్లి కరుణాకర్, దాబా రాజు, దేరంగుల చంటి, కిషోర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీగా యువకుల చేరిక





రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలంలో గల బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం భారీ సంఖ్యలో నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్, మండల నాయకుడు బొమ్మన వేని వరంశరావులు ఆధ్వర్యంలో 50 మంది యువకులు, మహిళలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ మజీద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ కవితక్క ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు కవితక్క రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని కవితక్క ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తాము టిఆర్ఎస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందని యువకులు చెప్పడం అభినందనీయమన్నారు. కవితక్క ముఖ్యమంత్రి అయితే. తెలంగాణలో పాంచ జన్యశీ ద్వారా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి--ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పాటుపడడానికి కవితక్క పార్టీని ఆవిర్భవించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, రైతులు, మహిళలు, యువతకు అవకాశాలు కల్పిస్తూ అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కవితక్క ఆదేశాల మేరకు పనిచేస్తామని మజీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ కదిరే రేణుక, బొమ్మనవేణి పద్మ, ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండల ఇన్చార్జులు కదిరే భాస్కర్, మార్వాడి దేవరాజు, సీనియర్ నాయకులు ఆల్లె శంకర్, బందెల రాజు, చరణ్, సిద్దు పాల్గొన్నారు

# ఆక్రమణల చెర నుంచి దారికి విముక్తి.

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు చొరవతో దారి సమస్యకు పరిష్కారం.**

**-ఆక్రమణలతో మూసుకుపోయిన దారిని తెరిపించిన అధికారులు**

**- బతుకమ్మకు పెద్దవాగుకు వెళ్లేందుకు గ్రామస్తులకు ఊరట**





పినపాక మండలం ,పోట్లపల్లి గ్రామపంచాయతీలో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని దారి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దారికి ఇరువైపులా ఉన్న కొందరి ఇళ్లవారు ఆక్రమించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి, దారి క్రమంగా మూసుకుపోయింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం దసరా ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో గ్రామ మహిళలు బతుకమ్మ ఆడేందుకు ప్రతిరోజూ పెద్దవాగు వద్దకు వెళ్లాల్సి వస్తోంది. అయితే దారి ఆక్రమణలకు గురై మూసుకుపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో గ్రామస్తులు సర్పంచ్ సమ్మయ్యతో కలిసి సమస్యను ఎంపీఓ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు పోట్లపల్లి గ్రామానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి ఆక్రమణలను తొలగించి రాకపోకలకు వీలుగా దారిని అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి దారిని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు గ్రావెల్, మట్టి పోసి చదును చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించిన ఎంపీఓకు

# పేకాట స్థావరంపై అశ్వరావుపేట పోలీసులు మెరుపు దాడి



మండలంలోని కన్నాయిగూడెం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయ సమాచారం మేరకు అశ్వరావుపేట ఎస్సై టి. యాయాతి రాజు మరియు సిబ్బంది మెరుపు దాడి చేసి 5 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ. 7200 నగదు, 7 మోటార్ సైకిళ్ళు మరియు ఆరు మొబైల్ ఫోన్లో, స్వాధీనం చేసుకోగా మరి కొంతమంది పరారీలో ఉన్నారని కేసు నమోదు చేయడం జరిగింది. పేకాట కోడిపందాలు,వంటి జూదాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఈ. సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అశ్వరావుపేట ఎస్సై యాయాతి రాజు సూచించారు. ప్రజలు జూదం సంబంధించిన సమాచారాన్ని డయల్ 122 కి కాల్ చేసి సమాచారం అందించగలరని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర క్రికెట్ జట్టుకు మండల విద్యార్థిని ఎంపిక.




పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కోన. ప్రతీక చౌదరి రాష్ట్రస్థాయి అండర్--17 బాలికల క్రికెట్ పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్--17 బాలికల క్రికెట్ సెలక్షన్ ప్రక్రియలో బౌలింగ్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచింది.ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ తన బౌలింగ్తో ఆకట్టుకున్న ప్రతీక చౌదరిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.క్రీడలతో పాటు చదువులోనూ విద్యార్థులు రాణించాలని, పట్టుదలతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రామిరెడ్డి పేర్కొన్నారు. కోన ప్రతీక చౌదరి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
విద్యార్థిని ఎంపిక పట్ల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి. వరలక్ష్మి అభినందనలు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతీక చౌదరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పినపాక మండలానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు, తోటి విద్యార్థులు ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కోన ప్రతిక చౌదరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి ఆమెను అభినందించారు.

# బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణకు సన్మానం.




పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బయ్యారం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ సారం రామకృష్ణను పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆదివారం పినపాక మండలం, ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది రామకృష్ణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ శాఖకు అందించిన సేవలను అధికారులు, సిబ్బంది గుర్తుచేసుకున్నారు. బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన సమయంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు.పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సారం రామకృష్ణకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనురులో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



రాజన్న సిరిసిల్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐ ఎమ్ ఏ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ వారి సౌజన్యంతో కొలనురు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జలగం అరవింద్ రావు ఉప సర్పంచ్ బిట్ల బాబు పాలకవర్గ సభ్యులు ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించారు
ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామం నుండి సుమారు 150 మందికి పైగా రోగులు విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలను పరీక్షించుకున్నారు క్యాంపునకు వచ్చిన రోగులందరికీ నిపుణులైన వైద్యులతో ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు
ఈ శిబిరంలో ఐఎంఎ ఐ ఎమ్ ఏ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు డాక్టర్ చికోటి సంతోష్ ట్రెజరర్ డాక్టర్ జైల్ సింగ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సాయి కుమార్ అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ గోవర్ధన స్వామి పాల్గొని వైద్య సేవలు అందించారు అలాగే అబ్స్టెట్రిక్స్ నిపుణులు డాక్టర్ మాధవి ఎమ్ ఎస్ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ప్రవీన్ వర్మలతో పాటు ఫైనల్ ఇయర్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు పి ఆర్ ఓ హరీష్ హాస్పిటల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్లు వైద్య పరీక్షల నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు శిబిరాన్ని విజయవంతం చేసినందుకు సర్పంచ్ జలగం అరవింద్ రావు ఐఎంఎ ప్రతినిధులకు మరియు అశ్విని హాస్పిటల్ వైద్య బృందానికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా.



పినపాక మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోడిరెక్కల రమేష్ తండ్రి [illegible] అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి భరోసాని అందిస్తూ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సంబశివరావు, మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు,పటేల్ భద్రయ్య, సత్యనారాయణ, బుల్లిబాబు,పోలిశెట్టి సత్తిబాబు,వెంకటేశ్వరరెడ్డి,మాజీ సర్పంచ్ కొమరం నారాయణ,దొడ్డా శ్రీనివాసరెడ్డి,రామకృష్ణ,దాట్ల మోహన్ రావు, రమేష్,కిరణ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# మెల్లవాయిలో ఉచిత వైద్య సేవల వెల్లువ

**300 మందికి వైద్య పరీక్షలు.. అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ**




నాంపల్లి మండలం మెల్లవాయి గ్రామంలో దివ్య చక్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీహిత హాస్పిటల్ చైతన్యపురి, హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు సీహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సుమారు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈఎన్టీ మరియు జనరల్ సర్జన్ డాక్టర్ శివప్రసాద్ ఎం.డి. డాక్టర్ శ్రీకాంత్ తదితర వైద్యులు రోగులను పరీక్షించి వారి ఆరోగ్య సమస్యలపై తగిన సూచనలు సలహాలు అందించారు.పేద సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇప్పటివరకు 60 నుంచి 70 వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో చార్టర్డ్ అకౌంటెంట్ కొండల్ రెడ్డి డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి డైరెక్టర్ శ్రీధర్ దేవేందర్తో పాటు వైద్య సిబ్బంది నిర్వాహకులు గ్రామస్థులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం అక్టోబర్ 05, 2026

www.trinetnews.com

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అటకెక్కించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం నగారదుబ్బ తండాకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం దేవరకొండలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.రవీంద్ర కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,నిరుద్యోగులు, రైతులు,మహిళలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని చెప్పి అనేక ప్రాంతాల్లో కరెంటు కోతలు



విధిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకాన్ని కొనసాగించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అటకెక్కించారని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేవని, నేడు యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి దాపరించిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలను నమ్మి మోసపోయామని,కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డిండి మండల మాజీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,సింగరాజు పల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జిఎస్) నిర్వహణ

**మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జి ఎస్ )ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.
అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం గవర్నమెంట్ ఏపీ ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం లి"సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్"లను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు.
కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది.
అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా

మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ద్వారకాతిరుమలలోని విర్డ్ ఆర్థో ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మొత్తం 130 మంది మహిళలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ టీకాలను అందజేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న గర్భాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే అడ్డుకోవడంలో హెచ్‌పీవీ టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.
సమాజంలో ఆరోగ్యంపై, ప్రత్యేకించి మహిళా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని లయన్స్ డిస్ట్రిక్ట్ 316జీ పాస్ట్ గవర్నర్ ఎన్.వి.ఎస్. పాపారావు నాయుడు తెలిపారు.భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.
విర్డ్ ఆసుపత్రిలో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్, మాజీ జెడ్పీటీసీ




మొగతడకల లక్ష్మీరమణి, మొగతడకల శ్రీనివాసరావు, మొగతడకల ఓం ప్రకాష్, చింతమనేని హనుమంతరావు ముఖ్య ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ త్రినాథ్ రావు, చైర్మన్ ఎస్.వి. సుధాకర్, వి. నారాయణమూర్తి, ఐ.వి.ఆర్. సుధాకర్ రావు, ఎస్.వి.ఎన్.ఎన్. నివృత్ రావు తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు పావులూరి మధుసూదన్ రావు, సెక్రటరీ అల్లాడ హరే రామకృష్ణ, ట్రెజరర్ ములకాల పానకాలు, క్లబ్ అడ్మిన్ పులప ఆనంద్ కుమార్, చింతమనేని హనుమంతరావు, జి.వి.కె. బాబ్జి, మొగతడకల శ్రీనివాసరావు, టి. సత్యనారాయణ, పసుమర్తి సోమశేఖర్, ఎల్. సదానంద శ్రీనివాస్, ఘంటా గిరి, ఎన్. రాజేంద్రనాథ్, శశి స్కూల్ ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
ఇక వైద్యుల విభాగంలో డాక్టర్ భవ్యచంద్ మన్నే, డాక్టర్ పి.వి. నాగేంద్ర బాబు, డాక్టర్ బాలాజీ, డాక్టర్ సింధు, డాక్టర్ రమ్య, డాక్టర్ మహిత, డాక్టర్ యోసెఫ్ తదితరులు పాల్గొని సేవలందించారు.

## అక్రమ కేసులు, ఎన్నికల్లో అధికార దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు.వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి నెల్లూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయన, ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలు జరగకుండా చూడాలని, పోలీసు-- రెవెన్యూ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపించడం వంటి పరిణామాలపై కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు.ఓటర్ల జాబితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలిఓటర్ల జాబితాల తయారీ,



సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలని కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేర్చబడకుండా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ప్రతిపక్ష నాయకులపై అక్రమ అరెస్టులు, నిర్బంధాలు లేదా బెదిరింపులకు పాల్పడితే వైఎస్ఆర్‌సీపీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటుందని పేర్కొన్నారు.
ఇటీవల వైఎస్ఆర్‌సీపీ నాయకులపై జరుగుతున్న అరెస్టులతో పాటు తమ పార్టీ నాయకులపై అభ్యంతరకరమైన భాష ప్రయోగిస్తున్న అంశాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.పోలింగ్ రోజున కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలిపోలింగ్ రోజున ఎలాంటి దౌర్జన్యాలు, బెదిరింపులు, ప్రలోభాలు లేదా అధికార దుర్వినియోగానికి అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు."నెల్లూరులో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని అధికారులు కల్పించాలి. అధికారంలో ఎవరు ఉన్నా చట్టం అందరికీ సమానంగా అమలు కావాలి" అని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి, చట్టపరంగా పోరాడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణంలో ఉన్న 13వ వార్డుకు సంబంధించిన లైన్మెన్ పై చీటింగ్ కేసు నమోదు చేయాలి.?

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఓ ప్రైవేటు రంగానికి సంబంధించిన మీడియా సంస్థకె టోకరా.?
అందరిని ఆశ్చర్యపరుస్తుంది, అనడంలో ఎటువంటి సందేహం లేదు ఎటువంటి సందేహం లేదు,
మాచర్ల పట్టణంలోని కొందరు లైన్ మెన్ లు కాసులకు కక్కుర్తి పడి, విద్యుత్ మీటర్ల కు సంబంధించిన తన పేరుమీద ఎటువంటి మీటర్ వాడనప్పటికీ సుమారు 30 నెలలుగా విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది, అది కూడా ఈ మధ్యకాలంలోనే వారు క్రితం తాను తేరుకొని 30 నెలలుగా విద్యుత్తు చార్జీలు చెల్లించడం ఏంటి అనే గ్రహించారు, ఆటో పే సిస్టంలో మీ నెంబరు వెంటనే కావడంతో ఆటోమేటిక్ గా కట్ అవుతాయని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కొందరు కొలీగ్స్ చెప్పడంతో తానే ఆశ్చర్యపోయాడు,
ఎటువంటి బ్యాంకు రుణాలు లేనప్పటికీ,తాము ఎకౌంట్లో ఎంత ఉన్నాయి పరిశీలించలేదు, ఆటో పే సిస్టం ద్వారా తన అకౌంట్లో ఉండాల్సిన కాస్త బూడిద పాలు అయిందని గ్రహించిన బాధితుడు సంబంధించిన


Andhra Pradesh Central Power Distribution ...

₹1,079

| Bill date | Due date |
| --- | --- |
| Mar 7, 2025 | Mar 22, 2025 |
| **Bill number** | **Bill period** |
| BsJ3SWWVbI | MONTHLY |
| **Account holder** | **Service number** |
| BATTU MARIYAMMA | 1431100016982 |

Andhra Pradesh Central Power Distribution Corporation Limited does not allow payment after due date. Connect with your biller directly for more details.

G Pay

విద్య విద్యుత్ శాఖ అధికారులపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి ఈ. ఏ ఈలుపై లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మాన్ లు, జూనియర్ లైన్మెన్లు, ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు,
సామాన్యులు ఒక విద్యుత్ మీటర్ పొందాలంటే సవా లక్ష రూల్స్ పెడతారు?
ఇది అంశంపై పల్నాడు జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ వారికి, విద్యుత్ శాఖ మంత్రికి, జూనియర్ లైన్మెన్, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, ఏఈ, డి ఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాచర్ల తహసిల్దార్ వారికి, మాచర్ల టౌన్ ఇన్స్పెక్టర్ వారికి విజ్ఞప్తి తెలియజేస్తున్నారు.

## మండల కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక సమావేశం.

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలతో బయ్యారం క్రాస్ రోడ్ నందు గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో




ప్రత్యేక సమావేశం నిర్వహించారు. "సర్" కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని అక్టోబర్ 08వ తారీకున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పినపాక మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు, అనుబంధ సంఘం నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గోడిశాల రామనాధం, జిల్లా డిసిసి సెక్రెటరీ బోడ రమేష్, అనుబంధం సంఘం నాయకులు సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రత్తిపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాద్, సర్పంచ్ లు తొలేం స్వప్న, నాగ కుమారి, సుహాసిని, మట్ట బాబురావు, ఉప సర్పంచ్లు రామ్మోహన్, శిరీష, ఆరె నవీన్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఇంటింటా అంబేద్కర్ కార్యక్రమం..!!

కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం "ఇంటింటా అంబేద్కర్ ఆశయాలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో మాల మహానాడు, ఒంటిమిట్ట మండలం కన్వీనర్ గా కదిరి చంద్రపాల్, మాల మహానాడు ఒంటిమిట్ట మండల యూత్ కన్వీనర్ గా డి.ప్రభు కుమార్, లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి






ముఖ్య అతిథులుగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, మాల మహానాడు సీనియర్ నాయకులు కత్తి చంద్ర హాజరయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డి. ప్రభు కుమార్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా లింగం సంజీవ్ మాట్లాడుతూ..మాలల ఐక్యతను పెంపొందించడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించడం కోసం "ఇంటింటా అంబేద్కర్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
రాబోయే రోజుల్లో మాల మహానాడును మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు ఏ. నాగరాజు, ఏ. బాబు, ఆర్. ప్రవీణ్, బి. శ్రీహరి, వెంకటరమణ, హెచ్. నిత్య, రాము తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముక్త్యాలరాజా కృషితోనే సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం: కెసిపి ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ

**ఘనంగా ముక్త్యాలరాజా 109 వ జయంతి వేడుకలు**



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం ముక్త్యాల రాజా కృషితోనే సాధ్యమైందని మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ అన్నారు.ఆదివారం ముక్త్యాలరాజా 109 వ జయంతి వేడుకలను నాగార్జున సాగర్ విజయపురిసౌత్ లో ఘనంగా నిర్వహించారు.సాగర్ డ్యామ్ ముఖ ద్వారం ఎదురుగా కెసిపి పార్కు లోని ముక్త్యాలరాజా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ముక్తాల రాజా కృషి లేకపోతే సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం అయ్యేది కాదన్నారు.ఆనాడు ఖోస్లా కమీటి కి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆవశ్యకతను తెలియజేసి ప్రాజెక్టు రూపకల్పనలో ముక్త్యాల రాజా చేసిన కృషి గర్వనీయం అన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆనాటి దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పునాది రాయి డిసెంబర్ 10,1955 సంవత్సరంలో ఏర్పాటు చేశారన్నారు.ఆనాటి డ్యాం నిర్మాణానికి శ్రమించిన కార్మికులను మనం అందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఆనాడు బంజరు భూములుగా ఉన్న పొలాలు నేడు సిరులు పండిచే భూములుగా మారటానికి ముక్త్యాల రాజా చేసిన విశేష కృషేనని తెలిపారు.సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లు నీరు ద్రవ రూపంలో ఉన్న బంగారము అనే సూక్తిని బలంగా నమ్మిన వ్యక్తి ముక్త్యాలరాజా అని అన్నారు.తన సొంత నిధులను వెచ్చించి ఖోస్లా కమిటీకి సాగర్ డ్యాం ప్లాన్,అడవిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ హెచ్ఓడి లు,యూనియన్ ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి:పి. డి. ఎస్. యు



మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని పీ.డీ.ఎస్.యు కైకలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ప్రభుత్వనిబంధనల ప్రకారం సెలవు దినములలో క్లాసులు నిర్వహించకూడదు అని ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కైకలూరు పట్టణంలో ఉన్నటువంటి మ్యాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం టెన్త్ క్లాస్ విద్యార్థులకు యదేచ్ఛగా క్లాసులు నిర్వహిస్తుందని ఈ విషయం తెలుసుకొని పాఠశాల ముందు పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నాని అన్నారు. అయితే యాజమాన్యం మాత్రం మాకు స్థానిక ఎంఈఓ అనుమతిచ్చారని చెప్పిన నేపథ్యంలో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం గా ఎంఈఓ కి ఫోన్ చేయడం జరిగిందని అయితే ఎంఈఓ ఆ యొక్క పాఠశాలలో క్లాసులు జరగకుండా అరికట్టడంలో ఎంఈఓ విఫలమయ్యారని నాని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవడంలో స్థానిక ఎంఈఓ- 1 రామారావు విఫలమయ్యారని ఆయన పైన కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నాని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాగ్నెట్ ఆక్స్ఫర్డ్ స్కూల్ పైన విచారణ జరిపి ప్రభుత్వనిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని నాని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాఠశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం కూడా జరుగుతుందని నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు జి .శ్రీనివాస్,ఎమ్. జస్వంత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు సూచన



వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల పల్నాడు జిల్లా పరిశీలకులు, ఏపీ రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీసైదా తో కలసి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేడర్ మీటింగ్ నిర్వహించి, ముఖాముఖి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలపై, మండల, గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమిష్టిగా పని చేసి,భారీ విజయాలను సాధించాలని శ్రేణులకు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కజ్జం సైదయ్య, పంగులూరు అంజయ్య పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తానేటి వనిత పరామర్శ

ద్వారకాతిరుమల గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు కుటుంబ సభ్యులకు ఇటీవల చేతికి ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి తానేటి వనిత ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రతాపనేని శ్రీనివాసరావు, బొండాడ వెంకన్నబాబు, రుద్ర వెంకట శివాజీ, దూలపల్లి ప్రసాదు, ఉక్కుర్తి వెంకట్రావు, బొండాడ సాత్యికి, గుర్రాల లక్ష్మణరావు, మునగాల పానకాలు, పొనమాల ఉమామహేశ్వరరావు, అంబటి రఘు తదితర ద్వారకాతిరుమల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



*పరామర్శ అనంతరం నాయకులతో మాజీ మంత్రి తానేటి వనిత*

## 3.46 లక్షలతో నిర్మించబోయే బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జూలకంటి



కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామం నుండి చిన్నగార్లపాడు వరకు 3. 46లక్షలతో బీటీ రోడ్ కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని అవిష్కరించిన కార్యక్రమం లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య , కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ పలువురు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

## మాచర్ల ఆర్టీసీ డిపో డ్రైవర్, కండక్టర్ ల పై దాడి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, అక్టోబర్ 4;**

మాచర్ల ఆర్టీసీ డిపో కి చెందిన డ్రైవర్, కండక్టర్ ల పై దాడి చేసిన సంఘటన గురజాల లో శనివారం జరిగింది. గురజాల పోలీసులు తెలిపిన కథనం మేరకు.. మాచర్ల ఆర్టీసీ డిపో కి చెందిన ఎక్స్ప్రెస్ బస్ గుంటూరు నుంచి మాచర్ల కి వస్తుంది, అదే బస్ లో ప్రయాణిస్తున్న గురజాల కి చెందిన మహిళ గురజాల లోని మాడుగుల అడ్డరోడ్డు వద్ద బస్ ని ఆపాలని కోరింది. కండక్టర్, డ్రైవర్ కొంచెం ముందుకు వెళ్ళి బస్ ను ఆపారు. ఆ టైం లో డ్యూటీ లో ఉన్న ఇద్దరూ విధులు ముగించుకొని వెళ్ళారు. ఇక మరో డ్రైవర్, కండక్టర్ అదే బస్ లో మాచర్ల నుండి గుంటూరు కి బయలుదేరారు. ఈలోపు సదరు మహిళ ఆమె కుటుంబ సభ్యులు బస్ కు ఐదు ద్విచక్ర వాహనాలు అడ్డంగా పెట్టి, బస్ ను ఆపి కండక్ట్, డ్రైవర్ లపై కోడిగుడ్లు, కర్రలతో దాడి చేశారు. అదే బస్ లో ప్రయాణిస్తున్న తోటి ప్రయాణికులు అడ్డుకోబోగా, వారిపైనా దాడి చేశారు. అంతటితో ఆగకుండా బస్ పై రాళ్ళు వేశారు. కండక్టర్ సోమయ్య గురజాల పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ ఇవ్వడంతో సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గురజాల పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టులపై దాడులపై ప్రత్యేక కమిటీ పునరుద్ధరణ

జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాల కేసులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనుంది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
General Administration (I&PR) Department - Re-constitution of the High Power Committee to look into the cases of attacks and assaults on Journalists - Orders -Issued.

GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
G.O.RT.No. 1913 Dated: 30-09-2026
Read the following:-

1. G.O.Ms.No.16, General Administration (I&PR) Dept., dated: 01.02.2018.
2. G.O.Ms.No.50, General Administration (I&PR) Dept., dated: 21.03.2018.
3. From the Director, I&PR, Vijayawada, Lr.No.1900/MR/2026, dated: 03.08.2026.

****

ORDER:-

In the circumstances stated by the Director, I&PR., A.P., in the reference 3rd read above, Government after careful examination, hereby issue orders for re-constitution of the High Power Committee to look into the cases of Attacks and Assaults on Journalists with the following members for a period of two (02) years:

| | | |
|---|---|---|
| a) | The Minister for Home | Chairman |
| b) | Minister for Information & Public Relations | Vice-Chairman |
| c) | Principal Secretary to Govt., Home Department | Member |
| d) | Principal Secretary to Govt., G.A (Poll) Dept., | Member |
| e) | Ex-Officio Secretary to Govt., GA (I&PR) Dept., | Member |
| f) | Inspector General of Police (Law & Order) | Member |
| g) | Representatives of recognized print Journalist Unions of Andhra Pradesh 1. A.P. Union of Working Journalist 2. A.P. Working Journalist Federation 3. A.P. Journalist Forum. | 3 (Three) Member |
| h) | One representative of management of Big Daily Newspapers/ Periodicals as nominated by the Government | Member |
| i) | Representative of the Small and Medium daily newspapers Association, A.P. | Member |
| j) | Representative of A.P. Electronic Media Journalist Association | Member |
| k) | Representative of Photographers Association | Member |
| l) | Director, I&PR Department | Member-Convenor |
| m) | Director, I&PR Dept., may appoint one member on co-option as Ex. Officio member based on the need and importance | Ex. Officio Member |

కమిటీ సభ్యులు
?హోం మంత్రి -- ఛైర్మన్.
సమాచార ఢ పౌర సంబంధాల శాఖ మంత్రి -- వైస్ ఛైర్మన్.
హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ.
సాధారణ పరిపాలన (పోల్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ.
సాధారణ పరిపాలన (అండ్ పిఆర్) శాఖ ఎక్స్-ఆఫీషియో సెక్రటరీ.
ఐజీపి (లా ఢ ఆర్డర్)
గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు.
పెద్ద దినపత్రికలు/పీరియాడికల్స్ మేనేజ్మెంట్ ప్రతినిధి.
చిన్న, మధ్య తరహా దినపత్రికల సంఘం ప్రతినిధి.
ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం ప్రతినిధి.
ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి.
డైరెక్టర్, ఐ అండ్ పిఆర్ -- మెంబర్ కన్వీనర్.

అవసరాన్ని బట్టి మరో సభ్యుడిని కో-ఆప్ట్ చేసే అధికారం కూడా డైరెక్టర్, (ఐ అండ్ పిఆర్) కు కల్పించారు. జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాల కేసులను పరిశీలించి, సంబంధిత అంశాలపై చర్యలకు దోహదపడే విధంగా ఈ కమిటీ వ్యవహరిస్తుంది.

# అమ్మైంది.. ఆకలి తీర్చింది



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ అన్నప్రసాద భవనంలో మానవత్వం పరిమళించింది. రెండు చేతులు లేని భక్తుడికి మహిళా ఉద్యోగిని అమ్మలా మారి అన్నం తినిపించారు.పశ్చిమ తాడేపల్లిగూడెంకు చెందిన ఉంగరాల సత్యనారాయణ స్వామివారి దర్శనానికి వచ్చారు. అన్నప్రసాదం తినేందుకు ఇబ్బంది పడుతుండగా గమనించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని గాయత్రి స్వయంగా అన్నం కలిపి తినిపించారు. దీంతో ఆ వృద్ధుడు భావోద్వేగానికి గురయ్యారు.

## పల్నాడు జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి జడ్పీపీఠం?



మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, జీడీసీసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కుమారుడు కుర్రి పున్నారెడ్డి కుమారుడు కుర్రి శివారెడ్డి కి జడ్పీ చైర్మన్గా బరిలో దించే ఆలోచనలో అధిష్టానం ఉంది. మాచర్ల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బ్రహ్మానందరెడ్డి వెంట ఎవరు లేనప్పుడూ, తానే అన్ని అయి నడిపిస్తూ బ్రహ్మానంధరెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన శివారెడ్డిని జడ్పీ చైర్మన్గా నియమించి ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. యువకుడు పార్టీలో నిత్యం కార్యక్రమాల్లో పాల్గొంటూ లోకేష్ తో సన్నిహితంగా ఉంటూ, పేద ప్రజలకు అండ దండగా ఉంటున్న శివారెడ్డికే మొగ్గు చూపిస్తున్న అధిష్టానం. ఇటీవల నరసరావుపేట కి లోకేష్ బాబు వచ్చిన టైంలో శివారెడ్డి కి హామీ ఇచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మంచి వ్యక్తి. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అదరభిమానాలను చూరగొని అధిష్టానం ఆశీస్సులు నిండుగా ఉన్నటువంటి శివారెడ్డి జడ్పీ ఛైర్మన్ అవుతారని అందరూ అనుకుంటున్నారు. పల్నాడు జిల్లాలో రెడ్డి సామాజిక వర్గాన్ని దగ్గర కావాలని ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం.

## మాచర్ల పీఏసిఎస్ నూతన ఛైర్మన్ గా గుండెబోయిన సాంబశివరావు ముదిరాజ్ ప్రమాణ స్వీకారం



**సన్మానించిన పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాడెబోయిన గురు ప్రసాద్ ముదిరాజ్**

పల్నాడు జిల్లా మాచర్ల పిఏసిఎస్ (సొసైటీ ) అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గుండెబోయిన సాంబశివరావు ముదిరాజ్ ను పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాడెబోయిన గురు ప్రసాద్ ముదిరాజ్ (వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు నివాసి) సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## ఈనెల 25న జరుగనున్న మొట్ట మొదటి కళ్యాణ మహోత్సవం



దుర్గిలో జరిగే చాత్తాద శ్రీ వైష్ణవ పురోహితుల ఆధ్వర్యంలో 108 వెంకటస్వామి కళ్యాణ మహోత్సవ భాగంగా మొట్టమొదటి కళ్యాణ మహోత్సవం 25/ 10/ 2026 న మాచర్ల నియోజకవర్గ పరిధిలోని దుర్గి లో నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ స్వామివారి కల్యాణం తిలకించి తీర్థప్రసాదాలు తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నారు.

## నిజాంనగర్ లో సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో 04-10-2026 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధ అమలుకు నిర్ణయించినట్లు సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు, యువత,మహిళల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తీ స్థాయిలో బెల్ట్ షాపులతో పాటు నాటుసారా, తయారికి,మద్యం విక్రయాలకు స్వస్తి పలకాలని కోరారు.ఈ నిర్ణయాన్ని అతిక్రమించిన వారికి 10.000/- రూపాయలు జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు.

## బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంద పెద్ద నర్సింహా

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొక్క జంగారెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ప్రజా జీవితంలో ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తుచేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ కృషి చేయాలని ఆకాంక్షించారు.వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ టీ ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, దళితరత్న అవార్డు గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కంద పెద్ద నరసింహా ధన్యవాదాలు తెలిపారు



# “చకోర -- Lunar Love Bird” సినిమా టీమ్ అందరిలో నిజాయితీ కనిపిస్తోంది, ఈ సినిమా సూపర్ సక్సెస్ కావాలి - ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ

**ఈ నెల 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ**

ఎఱస్త్రష్త్ర జీశీఎ జశీఎఎవతీఎఱుశ్రీం బ్యానర్ పై డా. చింతాడ హేమారావు నిర్మాతగా, ఎఖా -- ఎఱఱుస్త్రవ ×ఎశీఅఱఎ ాఱఅఖీబతీవం నిర్మాణ సారథ్యంలో మంగా శ్రీనివాస్ రచన- దర్శకత్వంలో రూపొందిన మాస్ పోయెట్రీ మ్యూజికల్ లవ్ స్టోరీ “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస”. శ్రవణ్, మలైకా టి. వాసుపల్ ను సరికొత్త ప్రేమ జంటగా పరిచయం చేస్తూ తెరకెక్కిన ఈ ప్రేమ కథ చిత్రం శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా ఈ నెల 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ అతిథిగా విశాఖలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

డీవోపీ రుప్ప గోపీకృష్ణ మాట్లాడుతూ - ఈ సినిమాను ఒక ఛాలెంజ్ గా తీసుకుని చేశాం. జస్ట్ 45 డేస్ లో మొత్తం షూటింగ్ కంప్లీట్ చేశాం. సినిమా ఔట్ పుట్ చాలా బాగా వచ్చింది. మీ అందరినీ మూవీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాను. అన్నారు.

హీరోయిన్ అనుష్క లూహార్ మాట్లాడుతూ - నేను హిందీలో సినిమాలు, వెబ్ సిరీస్ లు చేశాను. టాలీవుడ్ లో నటించాలనేది నా డ్రీమ్. ఈ చిత్రంతో ఆ కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది. నటిగా నాకు ఈ మూవీ ఒక మంచి అవకాశంగా భావిస్తున్నా. మేమంతా చాలా ఎఫర్ట్స్ పెట్టి చేసిన ఈ సినిమాను మీ అందరూ ఇష్టపడతారు. అన్నారు.

హీరోయిన్ మలైకా టి.వాసుపల్ మాట్లాడుతూ - నేను కన్నడలో నాలుగు సినిమాల్లో హీరోయిన్ గా నటించాను. సీరియల్స్ కూడా చేశాను. ఈ సినిమాతో తెలుగులో హీరోయిన్ గా అడుగుపెట్టడం సంతోషంగా ఉంది. మాలాంటి కొత్త టీమ్ ను ఎంకరేజ్ చేసేందుకు వచ్చిన శివ నిర్వాణ గారికి థ్యాంక్స్. మీరు ఇచ్చే సపోర్ట్ మా కొత్త వాళ్లకు ఎంతో ఎనర్జీ ఇస్తుంది. “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” ఒక క్యూట్ రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఈ చిత్రాన్ని అందంగా రూపొందించేందుకు మా ప్రొడ్యూసర్, డైరెక్టర్, మా టీమ్ ఎంతో ఎఫర్ట్స్ పెట్టారు. మా సినిమా మీకు తప్పకుండా నచ్చుతుంది. అన్నారు.




యాక్టర్ సుమన్ మాట్లాడుతూ - ఈ చిత్రంలో నేను హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ లో నటించాను. ఈ అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. ఈ సినిమా మా టీమ్ కు మంచి గుర్తింపు తీసుకొస్తుందని నమ్ముతున్నాను. ఈ నెల 9న థియేటర్స్ లో మా “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” సినిమా చూడండి. అన్నారు.

ప్రొడ్యూసర్ డా. చింతాడ హేమారావు మాట్లాడుతూ - ఈరోజు మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ గారికి థ్యాంక్స్. “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” మూవీ మా టీమ్ అందరి కల. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇదొక భిన్నమైన ప్రేమ కథ. ఈ సినిమా చూసి మీరు అందించే ప్రశంసలు, కొట్టే చప్పట్లే మాకు కోట్లాది రూపాయల ఆస్తిగా భావిస్తాం. జీవితంలో చకోర పక్షిని ఆదర్శంగా తీసుకోండి. మీరు అనుకున్నవి పట్టుదలగా సాధించండి. ఈ నెల 9న రిలీజ్ అవుతున్న మా చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో శ్రవణ్ మాట్లాడుతూ - హీరో కావాలనే నా కలను ప్రోత్సహించిన మా పేరెంట్స్ కు, ఈ చిత్రంలో అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. శివ నిర్వాణ గారి సినిమాలకు నేను పెద్ద అభిమానిని. ఆయన మా ఈవెంట్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” సినిమాలో స్నేహితుల మధ్య బంధాన్ని, తల్లి కొడుకు మధ్య బంధాన్ని, ప్రేమ జంటలోని అనుబంధాన్ని చూస్తారు. ట్రైలర్ లో మీరు చూసినదానికంటే సినిమాలో ఇంకా ఎన్నో సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. 9వ తేదీన థియేటర్స్ కు రండి ట్రైలర్ లో మీకు చూపించకుండా దాచిన ట్విస్ట్ మా మూవీలో చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.

డైరెక్టర్ మంగా శ్రీనివాస్ మాట్లాడుతూ - “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” ఇదొక అమ్మ చెప్పిన ప్రేమ కథ. ఒక అబ్బాయి ప్రేమ కథ. ఒక అందమైన ప్రేమ కథ. చకోర ఒక విశిష్టమైన పక్షి. దాహం వేస్తే ఎక్కడ పడితే అక్కడ నీళ్లు తాగకుండా వర్షపు నీళ్లతోనే దాహం తీర్చుకుంటుంది. మనం కూడా జీవితంలో స్వచ్ఛమైన ప్రేమ కోసమే వేచి చూడాలనేది మా సినిమాలో చెబుతున్నాం. చకోర పక్షికి జాబిల్లిని చేరాలని కోరిక. దాన్ని చేరేందుకు అలుపెరుగకుండా ప్రయత్నిస్తుంటుంది. ఆ ప్రయత్నంలో మరణిస్తుంది గానీ ప్రయత్నం ఆపదు. మనం కూడా చకోర పక్షిలా మన లక్ష్యాన్ని చేరుకునేందుకు అవిశ్రాంతంగా ప్రయత్నించాలి. ఇదే చకోర పక్షి మనకు నేర్పించే పాఠం. మా సినిమాకు ప్రివ్యూస్ వేశాం. చూసిన వాళ్లు జెన్ జీ ప్రేమ కథ అని, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. మరికొందరు క్లాసికల్ కమర్షియల్ సినిమా అంటున్నారు. మా సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బ్యూటిఫుల్ ఫస్టాఫ్, వండర్ ఫుల్ సెకండాఫ్ అంటున్నారు. థియేటర్స్ లో ఈ నెల 9న ప్రేక్షకులు అందించే విజయం కోసం ఎదురుచూస్తున్నాం. అన్నారు.

అతిథిగా వచ్చిన డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ - వైజాగ్ కు వచ్చిన ప్రతిసారీ మన ఊరి అబ్బాయి అంటూ మీరు చూపించే ప్రేమ నాకెప్పుడూ ప్రత్యేకమే. అయితే నా సినిమాల్లో ఏ ఫంక్షన్ ఇక్కడ జరగలేదు. ఇరుముడి సక్సెస్ తర్వాత ఈ రోజు “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” ఈవెంట్ ద్వారా మిమ్మల్ని కలుసుకోవడం సంతోషంగా ఉంది. చౌక్కాకుల వెంకట్రావు గారు మాకు బంధువు. ఆయన తన స్నేహితుడు ప్రొడ్యూసర్ హేమారావు కోసం నన్ను ఈవెంట్ కు పిలిచారు. ఈ టీమ్ లోని ప్రతి ఒక్కరిలో నిజాయితీగా పనిచేశాం అనే ఫీల్ కనిపిస్తోంది. మన వైజాగ్ నుంచి పూరి గారు పరశురామ్, నేను ఇలా చాలా మంది దర్శకులం అయ్యాం. ఇప్పుడు మంగా శ్రీనివాస్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. మీలో ఉన్న టాలెంట్ ను గుర్తించండి మీరు కూడా మరో పూరి, శివ నిర్వాణ కాగలరు. ఈ మూవీలో వర్క్ చేసిన యాక్టర్స్ అంతా ప్రామిసింగ్ గా ఉన్నారు. మ్యూజిక్, డీవోపీ..ఇలా టెక్నీషియన్స్ అందరూ మంచి ఔట్ పుట్ ఇచ్చారు. “చకోర -- ాబఱుతీ ాశీజవ దీఱతీస” సినిమాకు సూపర్ సక్సెస్ రావాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటీనటులు - శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్దన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు

టెక్నీషియన్స్

--------------

లొకేషన్స్ ఒ ప్రమోషనల్ ఆఫీసర్ : సనపల చిన్నబాబు
క్యాషియర్ : హరీష్
లైన్ ప్రొడ్యూసర్: కపర్ది
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ
ఎస్ఎఫ్ఎక్స్ : రఘునాధ్ కేమిశెట్టి
వీఎఫ్ఎక్స్ : చందు ఆది
డీటీఎస్ సౌండ్ ఇంజనీర్ : రాధాకృష్ణ
పాటలు : రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్
యాక్షన్ కొరియోగ్రఫీ - రామ్ కిషన్
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కే మీడియా)
ప్రొడక్షన్ డిజైనర్ - రామ్ చరణ్ తేజ్ లాభాని
డీవోపీ - రుప్ప గోపీకృష్ణ
ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్
మ్యూజిక్ డైరెక్టర్ - ప్రిన్స్ హెన్రీ
నిర్మాత - డా. చింతాడ హేమారావు
రచన, దర్శకత్వం - మంగా శ్రీనివాస్



## ఆ పాత్ర అయితే వెంటనే ఒప్పేసుకుంటా!

“ఎంచుకునే పాత్రలతోనే ఎప్పటికీ గుర్తుండిపోవాలని, అలాగే ఏదైనా మంచి పనిచేసేలా ఇతరులకు స్ఫూర్తినివ్వాలని నేను కోరుకుంటున్నా” అని అంటున్నారు అందాల తార కృతి శెట్టి. జయాపజయాలతో సంబంధం లేకుండా ఎదురైన అవకాశంతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్న ఈమె.. ఈ ఏడాది ప్రారంభంలోనే ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’, ‘వా వాతియార్’ లాంటి చిత్రాలతో తెరపై మెరిశారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి మాట్లాడుతూ.. “నా వృత్తిని నేను ఎంతగానో ప్రేమిస్తున్నా. అందుకే మరింత బలమైన నటిగా ఎదగడానికి చేయగలిగినదంతా చేయాలనుకుంటున్నా. నేను నటించే సినిమాలతో ప్రేక్షకుల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకురావడమే నా లక్ష్యం. భావోద్వేగభరితమైన పాత్రలు పోషించడంలో నాకు మంచి పట్టు ఉంది. కానీ నా కలల పాత్ర మాత్రం పూర్తిగా భిన్నమైంది. ఒక యువరాణి లేదా యోధురాలిగా నటించాలనేది నా కోరిక. దీని కోసం ముందే ఓ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నా. ఆ పాత్రతో ఎవరైనా నా ఇంటి తలుపు తట్టి పిలుస్తారేమో అని ఎదురుచూస్తున్నా. ఒక వేళ అలాంటి అవకాశం వస్తే.. రెండు వారాల్లోనే షూటింగ్‌లో కూడా పాల్గొంటా”అని చెప్పారు.

## సినీ కుటుంబమంతా ఒక్కటి కావాలి : చిరంజీవి



సాంకేతికతను ఉపయోగించి ఒక మహిళను అత్యంత హేయంగా చిత్రీకరించడం తనను తీవ్రంగా కలచివేస్తోందని అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి అసభ్యకర రీతిలో వీడియోలను సృష్టించడం అమానుషమని ‘ఎక్స్’ వేదికగా తీవ్రంగా ఖండించారు. “ఇది ఏ ఒక్క వ్యక్తికో, సినిమాకో పరిమితమైన సమస్య కాదు. ఈరోజు ఒకరికి ఎదురైన ఈ పరిస్థితి రేపు మీకు, నాకు, ఎవరికైనా ఎదురుకావొచ్చు. ఒకరి గౌరవానికి భంగం కలుగుతుంటే మనకెందుకులే అని మౌనంగా ఉండటానికి వీల్లేదు. దీనిని అరికట్టడం మనందరి బాధ్యత. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని, ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్న వారిని చట్టపరంగా జవాబుదారీ చేయాలి. వీటిని సరదాగానో, వినోదంగానో తేలికగా తీసుకొని వదిలేయడానికి వీల్లేదు. ఈ సమస్యపై తెలుగు ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి, ఇతర అనుబంధ సంఘాలతో మాట్లాడి, ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తా. సైబర్ క్రైమ్ అధికారులతో కలిసి పనిచేస్తూ బాధితులకు అండగా నిలవడం, ఇలాంటి కంటెంట్‌ను తొలగించేలా చర్యలు చేపట్టడం, బాధ్యులపై చట్టపరమైన చర్యలను ముందుకు తీసుకెళ్లడం ఈ విభాగం లక్ష్యంగా ఉండాలి. ఇందుకోసం తెలుగు సినీ కుటుంబమంతా ఒక్కటిగా ముందుకు రావాలి. మన సంఘాలు, కళాకారులు, సాంకేతిక నిపుణులు, ప్రేక్షకులు, అభిమానులు, అందరం సమష్టిగా కృషి చేయాలి. దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. దయచేసి ఇలాంటి వీడియోలను చూడొద్దు.. షేర్ చేయొద్దు. ఖండించే ఉద్దేశంతోనైనా వాటిని మళ్లీ పోస్ట్ చేయకండి. సంబంధిత ప్లాట్‌ఫామ్‌లకు, సైబర్ క్రైమ్ అధికారులకు రిపోర్ట్ చేయండి. మనిషి గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ఆ బాధ్యతను మనమంతా కలిసికట్టుగా నిర్వర్తిద్దాం” అని పోస్ట్ చేశారు.దేవర సినిమాలోని ‘చుట్టమల్లే’ పాట వీడియోను ఏఐతో మార్ఫింగ్ చేయడంపై సినీ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిని వదిలిపెట్టబోనని, బాధ్యులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే అగ్రకథానాయకుడు ఎన్టీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సెల్యులాయిడ్ సైంటిస్ట్

## సింగీతం ఇకలేరు

ప్రయోగాలకు పెద్దపీట వేస్తూ.. వైవిధ్యభరిత కథలతో సినీప్రియుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసిన దర్శక మాంత్రికుడు సింగీతం శ్రీనివాసరావు (95) ఇకలేరు. కొంతకాలంగా వయోధిక ఆరోగ్య సమస్యలతో చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వయసు అనేది కేవలం అంకె మాత్రమేనని నిరూపిస్తూ ఆఖరి శ్వాస వరకు వెండితెరపై సరికొత్త ప్రయోగాలు చేస్తూ అద్భుతాలు సృష్టించిన ఈ మహాదర్శకుడి నిష్క్రమణతో ఒక అద్భుత శకం ముగిసింది. సుదీర్ఘ సినీ ప్రయాణంలో తెలుగుతో పాటు తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 60కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించిన ఆయన.. 94 ఏళ్ల వయసులో తన చివరి చిత్రంగా ‘సింగ్ గీతం’ అనే సినిమాని తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా ఉదయగిరిలో 1931 సెప్టెంబరు 21న సింగీతం శ్రీనివాసరావు జన్మించారు. తండ్రి రామచంద్రరావు హెడ్‌మాస్టర్ కాగా తల్లి శకుంతలాబాయి వాయులీన విద్వాంసురాలు. తల్లి సంగీత నేపథ్యం ఆయనలో కూడా సంగీత అభిరుచిని పెంచింది. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో చదివేటప్పుడే నాటకరంగంలో ప్రవేశం ఏర్పడింది. ఈ క్రమంలోనే తొలిసారి స్కూల్లో లవకుశ నాటకంలో లవుని పాత్ర వేశారు. అదే సమయంలో టూరింగ్ టాకీస్‌లో చూసిన ‘సీతా కల్యాణం’, ‘శ్రీకృష్ణ లీలలు’ చిత్రాలు ఆయనపై బలమైన ముద్ర వేశాయి. ఉదయగిరిలో పదోతరగతి, గూడూరులో ఇంటర్ పూర్తి చేసిన సింగీతం.. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో బీఎస్సీ ఫిజిక్స్ చేశారు. ఆ సమయంలో హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో నాటకరంగ ప్రవేశం చేశారు. ఆ రోజుల్లోనే హాలీవుడ్ సినిమాలు బాగా చూసేవారు. డిగ్రీకి వచ్చిన తర్వాత సూళ్లూరుపేటలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. స్వయంగా రచించిన నాటకాలను తన విద్యార్థులతో ప్రదర్శింపచేశారు. దిగ్గజ దర్శకుడు కె.వి.రెడ్డి వద్ద ‘మాయాబజార్’ (1957) లాంటి గొప్ప చిత్రానికి సహాయ దర్శకుడిగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు వద్ద శిష్యరికం చేసిన అనుభవమే ఆయనను అద్భుతమైన మ్యూజికల్ చిత్రాలు తీసేలా చేసింది.

భార్యపై ప్రేమతో శ్రీకల్యాణీయం

సింగీతం శ్రీనివాసరావుకు లక్ష్మీ కల్యాణితో 1960లో వివాహం జరిగింది. కథా చర్చల్లో పాలుపంచుకుంటూ తన సినిమా స్క్రిప్టులు రాయడంలో సహాయపడే ఆమెతో ఉన్న అమితమైన అనుబంధానికి గుర్తుగా.. ‘శ్రీకల్యాణీయం’ అనే ఆత్మకథను ఇద్దరూ రచించారు. ఆ పుస్తకాన్ని ఆయన కుమార్తెల్లో ఒకరైన సుధా కార్తీక్ ఆంగ్లంలోకి అనువదించగా సింగీతం మనవడు అభినవ్ విడుదల చేశారు. 2022 మే 28న లక్ష్మీ కల్యాణి అనారోగ్యంతో చెన్నైలో కన్నుమూశారు. కుమార్తెలు, మనవళ్లతో కలిసి చెన్నై సాలిగ్రామంలో ఆయన నివసించారు. చెన్నైలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. సింగీతం మృతిపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా సంతాపం తెలిపారు.

రెండు జాతీయ పురస్కారాలు

మాటలు లేని సినిమాతో ప్రేక్షకులను నవ్వించడం, ఏడిపించడం సాధ్యమేనా? అనే ప్రశ్నకు సమాధానంగా కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో ఆయన తీసిన ‘పుష్పక విమానం’ (1987) భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక మైలురాయి. ఒక్క డైలాగ్ కూడా లేకుండా కేవలం హావభావాలు పలికిస్తూ, నేపథ్య సంగీతంతోనే అద్భుతమైన బ్లాక్ కామెడీని అందించి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. రెండు జాతీయ పురస్కారాలతో పాటు ఐదు నంది అవార్డులను, పలు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలను అందుకున్నారు సింగీతం.



# బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-టీపీసీసీ ఓబీసీ బహిరంగ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచేలా కులగణన నిర్వహించిందన్నారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులను భాగస్వామ్యం చేసి సమగ్రంగా కులగణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. బీహార్‌తోపాటు తెలంగాణ కూడా కులగణన నిర్వహించిన రాష్ట్రంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదు.. దేశంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల హక్కులకు సంబంధించిన అంశం అని మంత్రి చెప్పారు.
దేశవ్యాప్తంగా కులగణన జరగాలి.. ఇదే మా ప్రధాన డిమాండ్ అని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. సమావేశాలు, ప్రజా సభలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్సుల ద్వారా కులగణన ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. అన్ని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలు ఐక్యంగా నిలబడి సామాజిక న్యాయం కోసం పోరాడాలన్నారు. తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక



పోరాటాల్లో ప్రజల ఐక్యతే విజయానికి కారణమైందని మంత్రి పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు.
అనేక వెనుకబడిన వర్గాలకు ఇప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు. గ్రామపంచాయతీ స్థాయి నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకు అన్ని స్థాయిల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. తెలంగాణలో కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ తీర్మానం చేసిందని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయం తీసుకుని ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం రిజర్వేషన్ పరిమితి వంటి అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని, రిజర్వేషన్ల విషయంలో ప్రామాణికమైన గణాంకాలు అత్యంత కీలకం అని మంత్రి అన్నారు.
ప్రామాణికమైన గణాంకాల కోసం దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలని,
ప్రతి సామాజిక వర్గం జనాభా, సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు రావాలన్నారు.
కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం నిర్ణయించే అవకాశం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన అధికారాలను వినియోగించి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. గ్రామసభల్లో కులగణనకు అనుకూలంగా తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని కోరారు.
కులగణన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి తెలంగాణ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు . కులగణన – సామాజిక న్యాయానికి పునాదని , అన్ని వర్గాలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# బీసీలకు100 కాలేజీ హాస్టళ్లు, 100 గురుకులాలు మంజూరు చేయాలి

- **ప్రభుత్వ భూములను విక్రయించొద్దు**
- **ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో విద్యార్థుల ధర్నా**
- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
బీసీల కోసం అదనంగా 100 కాలేజీ హాస్టళ్లు,100 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను వేలం వేసి విక్రయించకుండా హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలలు, పేదల ఇళ్ల నిర్మాణానికి వినియోగించాలని కోరారు. జాతీయ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ నిఖిల్ పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లం యాదయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ప్రభుత్వ భూములు



ప్రజల ఆస్తులని, వాటిని విక్రయించడం వల్ల భావితరాలకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.
రాష్ట్రంలో 325 బీసీ కాలేజీ హాస్టళ్లు, 320 బీసీ గురుకులాలు ఉన్నప్పటికీ చాలా వాటికి సొంత భవనాలు లేవని తెలిపారు. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఏటా అద్దెల కోసం కోట్ల రూపాయలు ఖర్చువుతున్నాయని అన్నారు. అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు రూ.8,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని, బీసీ విద్యార్థులకు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కోర్సులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు నెలకు బాలికలకు రూ.1,000, బాలురకు రూ.800 పాకెట్‌మనీ ఇవ్వాలని, హాస్టళ్లలో అదనంగా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ భూముల విక్రయ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేసి, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.
ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ నాయకులు రాజేందర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు**
- **బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
అర్హులైన గీత కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొసైటీలు రెన్యూవల్ కాలేదన్న సాకుతో పెన్షన్ అర్హుల దరఖాస్తును తిరస్కరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్ బహద్దూర్‌లో గౌర్ తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సొసైటీలకు లైసెన్సుల కోసం రూ.1,000 కోట్ల నిధి కేటాయించాలని, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి



ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిలుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత ఉత్పత్తిదారుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కో- ఆర్డినేటింగ్ సెక్రటరీ బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలు, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని కోరారు. కల్లు దుకాణాల సెక్యూరిటీ డిపాజిట్లు, కాంపౌండింగ్ ఫీజులు రద్దు చేయాలని, గీత కార్మికుల ప్రమాద బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా తాటి, ఈత వనాల పెంపుకు 10 ఎకరాల చొప్పున భూమి కేటాయించాలని, కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో వృత్తి నిర్వహిస్తున్న గీత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాడంతో పాటు ఈనెల 19.20 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం 70 వార్షికోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిఎల్, మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, దూసరి శ్రీరాములు, చింతపల్లి పుల్లయ్య, తప్పెట్ల రాములు, బందం నాగేశ్వరరావు, బి.తిరుపతిగౌడ్, జె.ఆనంద్‌గౌడ్, మల్లని సుధాకర్‌గౌడ్, కనుకమామిడి శ్రీశైలంగౌడ్, జె.నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ మోదీయే గెలుస్తారని, ఇండియా కూటమికి భయం

- **అక్కడ రాహుల్, ఇక్కడ రేవంత్ రెడ్డి వస్తారనేది భ్రమ**
- **-ఉమ్మడి ఏపీ మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గొరకపూడి చిన్నయ్య దొర**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
దేశ ప్రధానిగా మళ్లీ నరేంద్ర మోదీ నాలుగవసారి పదవిలోకి వస్తారనే భయం ఇండియా కూటమిని పట్టిపీడిస్తోందని, ఏపీ బీజేపీ నేత, ఉమ్మడి ఏపీ మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గొరకపూడి చిన్నయ్య దొర అన్నారు. అందుకే, ఎలక్షన్ కమిషన్ పై లేనిపోని అపోహలు కల్పించి ఉద్యమాలంటూ యాగీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం లక్డీకాపూల్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు లో



విలేకరుల సమావేశంలో చిన్నయ్య దొర మాట్లాడుతూ, ఈసీని , ఈవీఎంలను బీజేపీ మేనేజ్ చేసి ఉంటే, విపక్షాలకు వివిధ రాష్ట్రాలలో అన్ని సీట్లు, ఓట్లు దక్కేవి కావన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేది కాదని, కర్ణాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వచ్చేవారా అని చిన్నయ దొర ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన నాయకత్వంతో బాధపడుతోందని వాపోయారు. సాధారణ ఎన్నికలలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తుందని చిన్నయ్యదొర ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ మీద, మూడేళ్ల పరిపాలించిన కాంగ్రెస్ మీద కూడా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్లో జగన్ మోహన్ రెడ్డి, మళ్ళీ అధికారంలోకి వస్తారనుకోవడం భ్రమ అని, ఇద్దరూ పగటి కలలతో, అధికారం సొంతం అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భారత దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు మోదీ మళ్లీ నాలుగో సారి అధికారంలోకి రావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని చిన్నయ్య దొర చెప్పారు.

# ఓటమి భయంతోనే ఉపఎన్నికలను అడ్డుకుంటున్నారు: బీజేపీ ఎంపీ డీకే అరుణ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:**
ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అద్భుత పాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. పాలనపై నమ్మకముంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ లోపాయికారీ ఒప్పందంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని తీవ్రంగా అప్పులపాలు



చేశాయని, అభివృద్ధిని కుంటుపరిచాయని డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఖైరతాబాద్ సీటును బీజేపీ గెలుచుకుందని, రాబోయే రోజుల్లోనూ అక్కడ కమలం జెండానే ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోందని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని డీకే అరుణహెచ్చరించారు.

# యువత మాదకద్రవ్యాలు దూరంగా ఉండాలి

**-రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04 :**
యువత మాదకద్రవ్యాలు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన మాదకద్రవ్య రహిత యువతే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కీలకమని ఎంపీ పేర్కొన్నారు.యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన మాదకద్రవ్యరహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో మై




భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం “నషా ముక్త్ యువ” వాక్‌థాన్ నిర్వహించింది. ఆదివారం చార్మినార్ వద్ద ప్రారంభమైన ఈ వాక్‌థాన్ ప్రభుత్వ సిటీ కాలేజ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యక్తుల శారీరక, మానసిక ఆరోగ్యంపై మాత్రమే కాకుండా, కుటుంబాలు, సమాజం దేశంపై కూడా విస్తృత ప్రభావాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు అన్ని రకాల మత్తు పదార్థాల దుర్వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ విశాల్, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రాజేష్, ఎన్ఎస్ఎస్ నరసింహ, డైవైఎస్ఓ శ్రీనివాస్, శశాంక్, ఏపీఎస్ యాదగిరి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీనివాస వ్రతం

**దోకిపర్రు మహాక్షేత్రానికి తరలివచ్చిన వందలాది భక్తులులి**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:**
దోకిపర్రు మహాక్షేత్రంలోని భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం శ్రీనివాస వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం కోసం వందలాది మంది భక్తులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.





ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి పర్యవేక్షణలో, ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ ఆధ్వర్యంలో శ్రీనివాస వ్రతాన్ని నిర్వహించారు. వ్రతానికి హాజరైన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసి, పూజా కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా వారు చూశారు .

**శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు**
శ్రీనివాస వ్రతంలో భాగంగా ముందుగా భక్తులు సంకల్పం చేసుకున్నారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారిని, శ్రీ భూదేవి అమ్మవారిని స్మరిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. వ్రతంలో భాగంగా స్వామివారి అష్టోత్తర శతనామావళి, మంత్రపుష్పం, హారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వ్రతానికి హాజరైన దంపతులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ, వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించి, మహాహారతి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**ప్రసన్న ప్రత్యేక పూజలు**
ఈ సందర్భంగా పామిరెడ్డి ప్రసన్న ప్రత్యేకంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీనివాసుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**భక్తులకు వేద పండితుల ఆశీర్వచనం**
శ్రీనివాస వ్రతంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వేద పండితులు ప్రత్యేకంగా ఆశీర్వచనం అందించారు. వ్రతం అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కుటుంబ సమేతంగా వ్రతంలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. శ్రీనివాస వ్రతం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో గోవింద నామస్మరణ చేస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వ్రతం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# తక్షణమే కరువు మండలాలు ప్రకటించాలి:

**టీఆర్ఎస్ చీఫ్ కవిత డిమాండ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04 :**
రాష్ట్రం కరువుతో అల్లాడుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలంటూ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు 20 అడుగులు పడిపోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణ యాగం చేసినా.. వర్షాలు పడక పోవడంతో ఆయన చేతులెత్తేశారని



వ్యంగ్యంగా అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 గంటలకు మించి విద్యుత్ ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు.విద్యుత్ కోతలు నిరూపించేందుకు సీఎం రేవంత్ స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రమ్మన్నా వస్తానంటూ ఆయనకు కవిత సవాల్ విసిరారు. ప్రభుత్వం ఏం చేసైనా రైతులకు కరెంట్ ఇచ్చి తీరాల్సిందేనని సీఎం రేవంత్‌కి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల్లో నిండుగా నీళ్లున్నా రాష్ట్రంలోని ప్రాజెక్టులను వాటితో నింపలేదని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత ప్రశ్నించారు

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ విధానాలు

**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,4.**
ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ విధానాలు ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లోని బెల్వర్డి గార్డెన్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఓటరు నమోదు ఎందుకని ప్రశ్నించారు. నూతన గ్రాడ్యుయేట్ లను మాత్రమే ఓటరు గా నమోదు చేసుకునే విధానాన్ని అమలు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా, ఆ విధంగా జరగడం లేదని అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో కూడా టెక్నాలజీ, కార్యక్రమంపై ఎలాంటి అవగాహన లేని వారిని బి ఎల్ ఓ లు గా నియమించడం వలన గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. దీని వలన లక్షలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించబడ్డాయని తెలిపారు. తిరిగి పేర్లు తొలగించబడ్డ ఓటర్లకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై లేదా అని ప్రశ్నించారు. పెద్ద వ్యవస్థ కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని ఎన్నికల కమిషన్ ఎందుకు తీసుకోవడం లేదన్నారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు





జరగనున్న నేపథ్యంలో అర్హులైన గ్రాడ్యుయేట్ లు ఓటరు గా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతంలో, మీకు పరిచయమున్న గ్రాడ్యుయేట్ లు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. ఓటు ఎవరికి వేయాలి అనేది అది మీ నిర్ణయంపై ఆధారపడి ఉందని, కానీ ముందు ఓటరుగా నమోదు కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రధానంగా విద్యుత్, త్రాగునీటి సమస్య నెలకొందని అన్నారు. మున్సిపల్, హోం, విద్యాశాఖ మూడు కూడా ముఖ్యమంత్రి తన వద్దే పెట్టుకొని వాటిపై ఇప్పటి వరకు పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీ లో చదువుకున్న అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి మాట్లాడే భాష అందుకు భిన్నంగా ఉందని, ప్రజలు అందరు గమనిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో త్రాగునీరు, విద్యుత్ వంటి సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ చేసి అవసరమైన చర్యలు తీసుకునే వారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ వివరాలు నమోదు చేసిన ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, అపార్ట్మెంట్ వాసులు మిట్టపల్లి జగ్గయ్య, రాజశేఖర్, ముకుంద్, సత్యనారాయణ, ఆనంద్, ప్రసాద్, పవన్,మామిడి బాల్ రెడ్డి, డాక్టర్ ఇందిర, బిఆర్ఎస్ పార్టీ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, లంబు శ్రీను,మిట్టపల్లి బాబూరావు,సాయిరాం చారి , హరిచారి, కొత్తూరు వెంకట్, ఎం ఎన్ శ్రీనివాస్, కృష్ణ ముదిరాజ్, నేరెటి రవి,శైలేందర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి భద్రత కల్పించాలి: బీఆర్ఎస్ నేత సాయి శ్రవణ్ రెడ్డి..

**15 రోజులుగా వేధింపులు, దాడులు జరుగుతున్నాయని ఆరోపణ..**

**నాచారం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4 :**
తనపై గత 15 రోజులుగా వరుసగా దాడులు, వ్యక్తిగత ఆరోపణలు, వేధింపులు జరుగుతున్నాయని మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల సాయి శ్రవణ్ రెడ్డి (ముద్దు బిడ్డ) ఆందోళన వ్యక్తం చేశారు. మల్లాపూర్ స్వామి వివేకానంద నగర్ లోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ప్రాణహాని ఉందని, పోలీస్ శాఖ తనకు పీఎస్ఓ భద్రత కల్పించాలని కోరారు. ఇటీవల తన ఇంట్లో తల్లిదండ్రులు ఉండే బెడ్రూమ్ అద్దాలను కొందరు దుండగులు ధ్వంసం చేశారని, ఈ ఘటనలో తన తండ్రి నిమ్మల వెంకట్ రెడ్డి తలకు గాయమైందని, మొబైల్ ఫోన్ కూడా పగిలిపోయిందని శ్రవణ్ రెడ్డి తెలిపారు. తనపై జరిగిన ఘటనలపై నాచారం పోలీస్



స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మూడు ఘటనలకు సంబంధించి ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులను కూడా కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు, సూర్య చంద్ర యూత్ క్లబ్ కు చెందిన కొందరు వ్యవహరిస్తున్నారని శ్రవణ్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ లో తాను చిన్ననాటి నుంచే చురుకుగా పనిచేస్తున్నానని, పార్టీ అధినేత కేసీఆర్, ల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, భవిష్యత్ లోనూ ఆయనతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పనిచేస్తానని తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేస్తానన్నారు. కాగా, శ్రవణ్ రెడ్డి తల్లిదండ్రులు నిమ్మల వెంకట్ రెడ్డి, నిమ్మల అమృత మాట్లాడుతూ తమ కుమారుడిపై దాడులు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కుమారుడి పుట్టుకపై డీఎన్ఏ పరీక్షల గురించి మాట్లాడటం తీవ్రంగా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు లేకపోవడంతో శ్రవణ్ రెడ్డిని దత్తత తీసుకున్నామని అన్నారు. అలా దత్తత తీసుకోవడం తప్పా అని ప్రశ్నించారు. కొందరు స్థానిక నాయకులై తమ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. తమ కుమారుడికి ఏదైనా హాని జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# ఏఐఐఏలో ముగిసిన 'స్వచ్ఛతా హీ సేవ--2026'

**అక్టోబర్ 31 వరకు ప్రత్యేక ప్రచారం 6.0 కొనసాగింపు**

**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
న్యూఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద సంస్థ (ఏఐఐఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ--2026' ప్రచారం అక్టోబర్ 2న ముగిసింది. ఏఐఐఏ స్వస్థవృత్త--యోగా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతలో భాగస్వామ్యం--స్వచ్ఛ భారత్, వికసిత భారత్' నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిశుభ్రత, బాధ్యతాయుత వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపై అవగాహన, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా సంస్థ ప్రాంగణంతోపాటు పరిసర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు కార్యక్రమంలో ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) పి.కె. ప్రజాపతి, డీయూ డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) మంజూషా రాజగోపాల, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) రాజగోపాల, ఏఎంఎస్ డాక్టర్ రాజారామ్



మహతోతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రాంగణమంతా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అని డైరెక్టర్ పి.కె. ప్రజాపతి పేర్కొన్నారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ పరిశుభ్రతకు నిరంతరం సేవలందిస్తున్న సఫాయి మిత్రులను ఘనంగా సత్కరించారు.'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మంజూషా రాజగోపాల, ప్రొఫెసర్ మహేశ్ వ్యాస్, ప్రొఫెసర్ రాజగోపాల, డాక్టర్ రాజారామ్ మహతోతోపాటు సీనియర్ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.పక్షం రోజులపాటు జరిగిన ప్రచారంలో అధ్యాపకులు, పీహెచ్డీ, పీజీ పరిశోధకులు, సిబ్బంది, రోగులు, వారి సహాయకులు భాగస్వాములయ్యారు. నాలుగు విధాల వ్యర్థాల విభజన, ఇంటి వద్ద కంపోస్టు తయారీ, తగ్గించడం--పునర్వినియోగం--రీసైక్లింగ్ (3ఆర్లు), ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. శ్రమదానంలో భాగంగా కార్యాలయాలు, సంస్థలోని వివిధ ప్రాంతాలను శుభ్రపరిచారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సమర్థంగా సేకరించడం, వేరు చేయడం, సురక్షితంగా పారవేయడం అనే అంశంతో చేపట్టిన 'ప్రత్యేక ప్రచారం 6.0'ను అక్టోబర్ 31 వరకు కొనసాగించనున్నట్లు ఏఐఐఏ వెల్లడించింది.

# ఘనంగా సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం

**శ్రీ రామచంద్ర స్వామి వాకల్యాణ మహోత్సవం**
**-కల్యాణోత్సవంలో పాల్గొన్న విజిలెన్స్ కమీషనర్ ఎంజీ గోపాల్, ఇతర ప్రముఖులు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
మేళ తాళాలు, వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక శోభ నడుమ భద్రాచలం శ్రీ సీతారా మచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం... భాగ్యనగరంలో కన్నుల పండుగగా జరిగింది. హరి హార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి ప్రధాన వేదికపై జరిగిన ఈ మహోత్సవంలో భద్రాచలం అర్చక బృందం సన్నాయి వాయిద్యాలతో భారీగా వచ్చిన భక్తుల కోలాహలంలో స్వామి వారి ఉత్సవ మూర్తులు, భద్రాచలం దేవస్థానం అర్చక బృందం, ప్రధానార్చకులు, స్థానాచార్యుల వ్యాఖ్యానంతో కూడిన వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య కళ్యాణ మహోత్సవానికి విజిలెన్స్ కమీషనర్ ఎంజీ గోపాల్,



విశ్రాంత డీజీ కేఆర్ నందన్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, సాహిత్య అకాడమీ సెక్రటరీ డా. నామోజు బాలచారి, భద్రాచలం ఈవో దామోదర్ రావు పాటు.. పలువురు అధికారులు, అనధికార ప్రముఖులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంజీ గోపాల్ మాట్లాడుతూ, భద్రాచలం సీతారామచంద్ర స్వయంగా రవీంద్రభారతిలో కొలువుదిరినట్లు ఉందని పేర్కొన్నారు. మారగాని శ్రీనివాసరావు అరుదైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఏనుగు బీభత్సం మావటికి తీవ్రగాయాలు



**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో టీటీడీకి సంబంధిచిన ఏనుగుల భీభత్సం సృష్టించడంతో మావటి చంద్రారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారి వాహన మండపంలో ఉంజల్ సేవ నిర్వహిస్తారు. ఆ సమయంలో టీటీడీకి సంబంధించిన ఏనుగులు ఆలయం వద్దకు తీసుకురావడం ఆనవాయతీ. ఊంజల్ సేవ పూర్తైన తరువాత ఏనుగులను తిరిగి ఉద్యానవనానికి తీసుకెళుతుండగా ఒక ఏనుగు ఒక్కసారిగా మావటిని కింద వేసి తొక్కివేయడంతో అతనికి రక్త వాంతులు అయ్యాయి. దీంతో భక్తులు హాహాకారాలు చేస్తూ పరుగులు తీశారు. 108 సహాయంతో గాయపడిన మావటిని ఆసుపత్రికి తరలించారు.

# జైసల్మేర్‌లో రెండు మగ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షుల విడుదల

**దశాబ్ద కాలంగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు చేసిన కృషికి మైలురాయి: భూపేందర్ యాదవ్**



**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
తీవ్ర అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పక్షి) సంరక్షణలో కీలక ముందడుగు పడింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆదివారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ ఎడారి జాతీయ ఉద్యానవనం పరిధిలోని సామ్ ప్రాంతంలో రెండు మగ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులను సహజ ఆవాసంలోకి విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి సంజయ్ శర్మతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ, దాదాపు దశాబ్ద కాలంగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరంగా చేసిన కృషికి ఇది మైలురాయి వంటి ఫలితమని పేర్కొన్నారు.

గ్రేట్ ఇండియన్ బస్టర్డ్‌తోపాటు ఇతర జీవజాతుల సంరక్షణకు శాస్త్రీయ సమాజం కృషి చేసేలా నిరంతరం మార్గనిర్దేశం, ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన 'ఎక్స్' వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల టీమ్ గోల్ఫ్‌లో భారత్‌కు రజతం

**అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌కు ప్రధాని అభినందనలు**

**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
ఆసియా క్రీడలు--2026 మహిళల టీమ్ గోల్ఫ్ పోటీలో రజత పతకం సాధించిన భారత క్రీడాకారిణులు అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.వీరి విజయం క్రీడ పట్ల వారికున్న దృఢ సంకల్పం, అంకితభావానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ విజయపథంలో కొనసాగుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు."ఆసియా క్రీడలు--2026 మహిళల టీమ్ గోల్ఫ్ విభాగంలో రజత పతకం సాధించిన అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌లకు అభినందనలు. వారి దృఢ సంకల్పం, క్రీడపై ఉన్న మక్కువను ఈ విజయం చాటుతోంది. రాబోయే రోజుల్లో వారు మరిన్ని విజయాలను సాధించాలి" అని ప్రధానమంత్రి కార్యాలయం 'ఎక్స్' వేదికగా పేర్కొంది.

# ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు కొద్ది నిమిషాల క్రితం చెన్నైలో కావేరి హాస్పిటల్లో వయోభారంతో తుదిశ్వాస విడిచారు



చివరిగా ఆయన నాగ్ అశ్విన్ నిర్మాణంలో సింగ్ గీతం అనే సినిమాకి దర్శకత్వం వహించారు 94 ఏళ్ళ వయసులో కూడా దర్శకత్వం వహించి విమర్శకుల ప్రశంసల సైతం అందుకున్నారు

# మెట్టిగూడ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్

**ట్రైన్ నైట్ న్యూస్ సికింద్రాబాద్అక్టోబర్:4/102026**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్




ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ నాయకులు మహిళా నాయకురాలు రూప రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



సోమవారం అక్టోబర్ 05, 2026
www.trinetnews.com

# విజయానికి ప్రతీక విజయదశమి

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ న్యూస్ 4:**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం నింపాలని
చార్టర్డ్ అకౌంటెంట్ బొగ్గరాపు భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు.
జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ అండ్ గ్లోబల్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్టర్డ్ అకౌంటెంట్ బొగ్గరాపు భాగ్యలక్ష్మి
పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో కొత్త ఆశలు, విజయాలు, ఆరోగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో
ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజావత్, ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ


చార్టెడ్ అకౌంటెంట్ శ్రీమతి బొగ్గారపు భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న జస్టిస్ కృష్ణారెడ్డి, కే వి రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు...

డా. నాగూల సత్యం గౌడ్ పాల్గొన్నారు. సభకు ముందు గురువులు పి. రంగనాయకి, పల్లి శిరీష , బి. కీర్తన, వందన తోట, వినయ్ రాథోడ్ కొరియోగ్రాఫర్ సయ్యద్ అస్లాం శిక్ష బృందాలు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...

**"కామెర్ల రోగికి లోకం పచ్చన"**



మానవ మేధస్సు ఆలోచన తీరు చాలా కష్టమైనవి క్లిష్టమైనవి బాహ్య ప్రపంచం ఎలా ఉంది అనేదానికంటే దానిని మనం ఎలా స్వీకరిస్తున్నామో అనేదే ముఖ్యం. ఈ విషయాన్ని జనానికి అర్థమయ్యేట్లు చెప్పేదే ఈ సామెత" కామెర్ల రోగికి లోకం పచ్చన". ఈ సామెత శరీరానికి వచ్చే రోగాన్ని కాకుండా, మనసుకు వచ్చే రోగాన్ని గురించి చెబుతున్నది.
ఇంకో రకంగా చెప్పాలి అంటే మనం ఏ రంగు కళ్ళజోడు పెట్టుకుంటే ఆ రంగులోనే ప్రపంచం కనపడుతుంది. సైకాలజీలకు ఈ జబ్బు ని కాగినేటివ్ బయాస్ లేదా ప్రొజెక్షన్ అని పిలవవచ్చు. ఒక వ్యక్తి తనలో ఉన్న నెగటివ్ భావాలను పక్కవారిపై రుద్దే విషయంలో ఈ సామెత వాడతారు.
ఇంకొన్ని సమయాల్లో ఒకసారి మోసపోయిన వ్యక్తి లేదా అందరినీ మోసం చేసే అలవాటు ఉన్న వ్యక్తి లోకంలో ఎవరిని నమ్మలేడు ప్రతి ఒక్కరిని అనుమానపు చూపుతోనే చూస్తాడు. అంతేకాదు ఎవరైనా తప్పు చేస్తే ఆ వ్యక్తి తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి అందరూ తనలాంటి వారే అని వాదిస్తూ ఉంటాడు.
ఉదాహరణకి లంచం తీసుకునే వాడికి లోకంలో అందరూ లంచగొండులుగానే కనబడతారు. దీన్నే తత్వజ్ఞానంలో "యద్భావం తద్భవతి" అంటారు. అంటే మన భావం ఎలా ఉంటుందో చుట్టూ ఉన్న సృష్టి కూడా అలానే కనపడుతుంది. అని అర్థం. ఈ సామెతకు సైంటిఫిక్ అర్థం ఏంటంటే"కాలేయం అంటే లివర్ సరిగా పని చేయనప్పుడు రక్తంలో "బిలిరుబిన్"అనే పచ్చటి పిగ్మెంట్ స్థాయి పెరుగుతుంది. దీనివల్ల కామెర్ల రోగికి కళ్ళు, గోళ్ళు ,చర్మం పసుపు రంగులోకి మారుతాయి. ఇంకా తీవ్రమైనప్పుడు ,వారు చూసి చూపులో కూడా పసుపు రంగు ఛాయలు కనపడతాయి. ఈ లక్షణాన్ని తీసుకొని మనుషుల మనస్తత్వాలు తప్పుదారిలో పోతున్నప్పుడు ఈ సామెత వాడతారు. దీని ప్రకారం చెడ్డవాడికి అందరూ చెడ్డగానే కనపడతారు అలాగే మంచి వాడికి కూడా అందరూ మంచిగానే కనపడతారు. అలాగే కొంతమందికి అనుమానించే రోగం ఉంటుంది. వాళ్లు ప్రతి దాన్ని సందేహ పడుతూనే ఉంటారు. ఉదాహరణకి ఒక చిన్న కథ చెప్తాను. అదేమిటంటే..
ఒక వ్యక్తికి కడుపులో కొంచెంగా నెప్పి వస్తుంది.
అతను డాక్టర్ దగ్గరికి పోయి వైద్యునితో తన నొప్పి సంగతి చెప్పి, కడుపులో ఏదో ఉంది అని భయంగా ఉంది డాక్టర్ గారు . ఓందయచేసి దాన్ని తీసేయండి అని చెప్తాడు. డాక్టర్ కి అతడి మనస్తత్వం అర్థమవుతుంది. వెంటనే మత్తు ఇచ్చి నట్లు నటించి అతడికి చిన్న రంధ్రం వేసి ఒక పురుగును తీసేసాను అని చెప్పి, ముందుగా ఏర్పాటు చేసుకున్న ఒక పురుగును చూపిస్తాడు. అతడు చాలా సంతోషంగా ఇంటికి వెళ్తాడు. కొన్నాళ్ళకి అతన్ని కలవటానికి అతని మిత్రుడు వస్తాడు. అతనితో తనకొచ్చిన సమస్య గురించి చెప్పి, డాక్టర్ ఎలా ఆ సమస్యను తగ్గించాడో చెప్పి, మహదానంద పడిపోతాడు .అప్పుడు అతని స్నేహితుడు అతనితో "ఒరేయ్ డాక్టర్ నీకు ఆపరేషన్ చేసి పురుగును అయితే తీశాడు కానీ ఆ పురుగు కడుపులో పిల్లల్ని పెట్టి ఉంటే అవన్నీ ఈపాటికి ఎన్ని అయ్యుంటాయో కదా అని చెప్తాడు. మళ్లీ కథ మామూలే. మళ్లీ వాడికి అనుమానం రోగమే.
ఇలాంటి మనస్తత్వాలు వల్ల ఎన్నో నష్టాలు జరుగుతూ ఉంటాయి. ఎప్పుడు పక్కవారి తప్పులు వెతుకుతూ ఉంటే ,వారెవరు దగ్గరికి రారు. అనుమానంతో ఏ పని చేయలేక వచ్చిన అవకాశాలను పోగొట్టుకుంటారు. కామెర్ల వ్యాధికి వైద్యం చేయించుకుంటే కంటి చూపు
సాధారణ స్థితికి వస్తుంది. మనసులో ఉన్న సంకుచిత ధోరణిని తగ్గించుకోవటం లేదా పూర్తిగా తీసివేయడం ద్వారా జీవితం సుఖమయం అవుతుంది. అంతేగాని మనలో లోపం పెట్టుకొని అదే దృష్టితో అందరిని చూస్తూ ఉంటే సమాజంలో మూర్ఖుడిగా ముద్ర పడిపోతాము.
శుభోదయం..... శశిబాల

# భారతీయ శాస్త్రీయ నృత్య కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని







**'కళార్చన'లో శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు**

**హైదరాబాద్, అక్టోబర్ 4:**
భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు . గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సంయుక్త ఆధ్వర్యంలో నెలవారీ శాస్త్రీయ నృత్య, సంగీత కార్యక్రమంలో భాగంగా 'కళార్చన' పేరిట ప్రముఖ మృదంగ కళాకారుడు వేముగంటి శ్రీధరాచార్య మృదంగ కచేరీ, జుజన్నా కోస్ట్రెజ్‌స్కా భరతనాట్య ప్రదర్శన అంబర్ పేట్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా ఈపీఎఫ్ఓ అకౌంట్స్ ఆఫీసర్ జి. ఉమ, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ మృదంగ విద్వాంసులు గురువు పాలకుర్తి రామచంద్ర శర్మ, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సీనియర్ సభ్యులు డా. ఎస్. అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
కళాకారుల తమ ప్రతిభను ప్రదర్శించేందుకు 'కళార్చన' వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ పూర్ణచందర్ రావు, గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోతి శేఖర్ పాల్గొని సభను సమన్వయం చేశారు.

# అలరించిన సినీ సంగీత విభావరి





**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ 4:**
అను సిస్టర్స్, సుమధుర ఆర్ట్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గానగంధర్వులు, పద్మభూషణ్ డాక్టర్ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం ఆరాధనోత్సవం సందర్భంగా "బతుకంతా పాడాలని వుంది... పాటగా బ్రతకాలాలని వుంది..."పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. కార్యక్రమానికి వంశీ సంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ గాయకుడు డాక్టర్ సిహెచ్. శ్రీనాథరావు, గోపీకృష్ణ, విజయ్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయనీ, గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# రవీంద్రభారతిలో ఘనంగా గాంధీ జయంతి --దసరా వేడుకలు



**హైదరాబాద్, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
జై జవాన్--జై కిసాన్--జై కళాకార్, గ్లోబల్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా వేడుకలు ఆదివారం లక్డీకాపూల్‌లోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా కళాకారులు శాస్త్రీయ సంగీతం, నృత్యంతోపాటు వివిధ కళారూపాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన గురువులు, కళాకారులను ఘనంగా సత్కరించి, బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. ప్రతి కళాకారుడికి 'ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు కళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, గురువులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీ॥ శే॥. ఉదయ్ కి. గాయనీ గాయకుల ఘన నివాళి, స్వర నివాళి, జన నివాళి......!!!



ఆహ్లాదకరమైన మెలోడీ క్లాసికల్ పాటలతో గాయనీ గాయకులు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పాటలు పాడుతూ ఉదయ్ కు ఘనంగా నివాళులు అర్పించినారు, ఈ మధ్యకాలంలో శ్రీమతి శారద రెండవ కుమారుడు ఉదయ్ శివైక్యం చెందిన విషయం మనందరికీ తెలిసిందే, శ్రీమతి ాఅయిఖఅఞ ఖబఝితీఞ,జూ.జ.జూ, ాబజూస్ శీట జూజజ ఎఎఎవతీఖఝిఞ ఎవశ్రీఖఅస్తుఖఝ,ఖఅఎ చీ.+.ా ఆధ్వర్యంలో రాగ రంజని స్వరార్చన కళా సేవా సంస్థ యువతేజం ట్రస్ట్ ఢ కలాం విజన్, డీ భారతి మణి ఫౌండేషన్ ఢ ఆనందలహరి కల్చరల్ ఈవెంట్స్ మరియు స్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సంస్థ, ఫ్రెండ్స్ ఫర్ సోషల్ సర్వీస్ వారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన గాయని గాయకులే కాక పక్క రాష్ట్రాలకు చెందిన వారు కూడా వచ్చి ఉదయ్ కు ఘనంగా ఇవాళి అర్పించారు,




శారదా స్టూడియోలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక ప్రవాహం లా ఒక ఉప్పెనలా వచ్చి స్వరనీరాజనాలతో నివాళు లర్పించడం గర్వించదగ్గ విశేషం, కోపతాపాలు ఈగోలు అన్ని పక్కన పెట్టి మనమంతా ఒకటే పాట ఒకే మాట మన జాతి గానం మన భాష గానం మన ప్రపంచ గానం అంటూ ఉప్పెనెల ఒక ప్రవాహముల వచ్చి శారద స్టూడియో ఒక మైలు రాయి, ఉదయ్ అందరి వాడు అనే నివాదంతో గాయని గాయకులు ఏకతాటిపై ఒక ప్రవాహం లా ఒక ఉప్పెనల వచ్చి ఆ కుటుంబానికి ఒక లైఫ్ లైన్ స్టోన్ ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి మేమున్నాం అంటూ
ఒకే వేదిక ఒకే భాష ఒకే బంకుటుంబం ఒకే మతం ఒకే భావన..... అదే పాట అదే మాట ఒకే వేదిక చేసుకొని ఉదయ్ కుమార్ కి ఘన నివాళులు అర్పించిన... గాయని గాయకులు... హైదరాబాద్ హిమాయత్ నగర్ శ్రీముఖి కాంప్లెక్స్ లో గల శారద స్టూడియో లో ఉదయ్ కుమార్ కి గాయని గాయకులు మొత్తం ఒకచోట స్వర నీరాజనాలతో., .... ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ అందరూ (150)మంది గాయనీ గాయకులు ఒక తాటిపైకి వచ్చి మధురమైన ఒక బాసటగా నిలిచి తమ స్వర నీరాజనాలతో... ఘనంగా నివాళు లపంపించినారు ఇది ఉదయ్ కుమార్ మరణించిన ఆయన రికార్డు ఆయన బ్రేక్ చేసినారు, ఈ కార్యక్రమం శారద స్టూడియో హిమయత్ నగర్ నందు మహాత్మా గాంధీ జయంతి రోజు అక్టోబర్ 2 2026 న జరిగినది గాయనీ గాయకుల ప్రపంచంలో ఇదొక మైలు స్టోన్ గా మిగిలిపోతుంది..

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136